నవతెలంగాణ
నమస్తే తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
గురువారం | డిసెంబర్ 12, 2024 | www.navatelangana.com

మండల స్థాయి ప్రతిభా పోటీలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్ బకల్వాడి లో మండల స్థాయి ప్రతిభా పరీక్షలు నిర్వహించారు. టీఎంఎఫ్ డివిజన్ బాధ్యులు కొర్ర కృష్ణ కాంత్ నాయక్,సైదిరెడ్డి మండల అధ్యక్షులు పండిత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ పరీక్షలు విద్యార్థులలో తార్కికశక్తిని, సృజనాత్మకత, ఆలోచన శక్తిని పెంపొందించడం కోసం ఎంతోగాను ఉపయోగపడతాయన్నారు. అనంతరం పరీక్ష ఫలితాలను ప్రకటించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో టీఎంఎఫ్ మండల బాధ్యులు తావుర్య, శ్రీశైలం, బాలు, జ్యోతి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధే ప్రథమ లక్ష్యం

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్



గ్రామాలభివృద్దే తమ ప్రథమ లక్ష్యమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలం చిల్లాపురం గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం ప్రధాన స్థానం ఇస్తుందన్నారు. గ్రామాల్లో కుల, మత పార్టీలకు అతీతంగా గామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేయించి, వాటి ద్వారా గ్రామ అవసరాలను తెలుసుకొని ప్రతిఒక్క గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శంకర్ రెడ్డి, బసవయ్య గౌడ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీం లను ...
ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

- బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటం రాజు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు స్కీం లను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పవద్దని బోర్డు ద్వారానే సంక్షేమ పథకాలు కార్మికులకు అమలు చేయాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక దొడ్డికొమరయ్య భవనంలో ఆ సంఘం జిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేయడానికి కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలవుతున్న ప్రమాద బీమా,సహజ మరణం,శాశ్వత పాక్షిక అంగవైకల్యం తదితర సంక్షేమ పథకాలను బీమా కంపెనీలకు టెండర్ల ద్వారా అప్పజెప్పాలని ఆలోచన చేస్తుందన్నారు. అన్ని యూనియన్లు కొద్దిగా వెనకకు తగ్గిన పూర్తిగా విరమించుకోకపోతే కార్మిక వర్గ ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. వెల్ఫేర్ బోర్డు సైట్ అందుబాటులోకి వచ్చిన ఇంకా క్లెయిమ్స్ పరిష్కారం కాకుండా ఉండిపోయాయని వీటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డులో 5500 కోట్ల రూపాయలు నిధులు ఉన్నాయని వాటిని కార్మికుల సంక్షేమాన్ని కాకుండా ఇష్టం వచ్చినట్లుగా దుబారా ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ, పోలే సత్యనారాయణ,బి దయానంద్, వరికుప్పల ముత్యాలు, అవుట రవీందర్ , బి సైదులు, బివెంకటయ్య యాదయ్య,మన్నెం శంకర్,ఎం రామకృష్ణ, శంకర్, ఎండి సర్దార్, ఎస్.కె హుస్సేన్, వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

సర్వే పారదర్శకంగా నిర్వహించాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి • ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలన



వార్డు ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

నవతెలంగాణ-హాలియా

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. గ్రామాల్లో అధికారులు చేపడుతున్న సర్వే కార్యక్రమంలో భాగంగా.. కలెక్టర్ మండలంలోని మదారి గూడెం, కొత్తపల్లి గ్రామాలతోపాటు హాలియా మున్సిపాలిటీలోని 7వ,12వ వార్డుల్లో సర్వే పని తీరుపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే సిబ్బందికి పలు సూచనలు చేయడంతో పాటు.. దరఖాస్తుదారులను కలిసి చర్చించారు. దరఖాస్తుల్లో పొందుపరిచిన సమాచారం ఆధారంగా క్షేత్రస్థాయిలో వివరాలను పారదర్శకంగా సేకరించాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు గతంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులైన ఉన్నారా..? ఇతర సంక్షేమ పథకాల్లో లబ్ధిదారులై ఉన్నారా..? అనే అంశాలపై వివరాలను సమగ్రంగా పొందుపరచాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడతారా..? లేదా అనే విషయాలపై దరఖాస్తుదారులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ఆమె వెంట పిడి రాజ్ కుమార్ మండల తహశీల్దార్ రఘు ఎంపీడీవో సుజాత మున్సిపల్ మేనేజర్ రషీద్ ఆర్ ఐ నవీన్ కుమార్ పలువురు వార్డు ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-కేతపల్లి

మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పల్లె చంద్రమ్మ దశదినకర్మకు బుధవారం ఎక్స్ ఎమ్మెల్యే దైద సుందరయ్య ఫౌండేషన్ ద్వారా సన్న బియ్యంను కుటుంబ సభ్యులు పల్లె వెంకన్న కు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యూసుఫ్ జానీ , పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల అమర్నాథ్ రెడ్డి , గ్రామ శాఖ అధ్యక్షులు భయ్యా ముత్తయ్య పాల ఆంధ్రయ్య ,పల్లె గురువయ్య ,దం డెం జోజి ,తహ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డును తరలించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలకు ఇబ్బంది కలిగించే డంపింగ్ యార్డ్ ను అక్కడ నుంచి తరలించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలోని రామ్‌నగర్ బంధం వద్ద ఏర్పాటుచేసిన డంపింగ్ యార్డ్ ప్రజలకు ఇబ్బందిగా మారిందన్నారు. ఈదులగూడెం, రాంనగర్ బంధం, బాధలపురం, అవంతిపురం, గూడూరు, కృష్ణాపురం గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. డంపింగ్ యార్డ్ లో ఉన్న వెళ్లే పదార్థాలను కాల్చి వేయడం వల్ల వాటి ద్వారా వెలువడే పొగతో వాయు కాలుష్యం వారి ఈ ప్రాంత ప్రజలకు ఊపిరితిత్తుల సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. గతంలో మినీ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదన ఉందని దానిని ఏర్పాటు చేసి తడి పొడి చెత్తను వేర్వేరుగా మార్చి ప్రజలకు ఉపయోగకరంగా ఉండే వర్మి కంపోస్టు ను తయారు చేయాలని కోరారు. లేకపోతే డంపింగ్ యార్డ్‌ను అక్కడి నుంచి తరలించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, నాయకులు వాడపల్లి రమేష్, పఠాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నివేదిక ప్రభుత్వానికి సమర్పిస్తాం

- రాష్ట్ర ఎస్సీ ఏకసభ్య కమిషన్ చైర్మెన్ డాక్టర్ షమీమ్ అక్తర్

నవతెలంగాణ -నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై స్వీకరించిన దరఖాస్తులన్నింటిని క్రోడీకరించి దానిపై నివేదికను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తామని రాష్ట్ర ఎస్ సి ఏకసభ్య కమిషన్‌చైర్మెన్ డాక్టర్ షమీమ్ అక్తర్ తెలిపారు. బుధవారం న నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై అధ్యయనం నిమిత్తం ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్ సి కులాలు, కుల సంఘాలు, వ్యక్తులతో బహిరంగ విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు షెడ్యూల్ కులాల సంఘాలు వ్యక్తులు షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ పై దరఖాస్తులను సమర్పించారు అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ బహిరంగ విచారణలో స్వీకరించిన దరఖాస్తులు, అభిప్రాయాలు అన్నింటిని శాస్త్రీయంగా అధ్యయనం చేసి నివేదిక రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. బహిరంగ విచారణలో 245 మంది వ్యక్తిగతంగా, కుల సంఘాల పరంగా దరఖాస్తులు సమర్పించారు. అనంతరం చర్లపల్లి బాలికల రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలను సందర్శించి అక్కడ విద్యార్థినులతో మాట్లాడారు. చదువే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. కమిషన్ చైర్మెన్‌డాక్టర్ షమీమ్‌అక్తర్‌కు ఆర్అండ్‌బి అతిథి గృహం వద్ద కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ఎస్సీకార్పొరేషన్ ఈడీ, జీఎం కోటేశ్వరరావు, డిఆర్ఓ అమరేందర్, ఆర్డీవో అశోక్ రెడ్డి స్వాగతం పలికారు . ఆయన వెంట రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ అదనపు డైరెక్టర్ శ్రీధర్, డిఎస్పి శివరాం రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, రాష్ట్ర కార్యాలయం సుపరింటెండెంట్ సజ్జన్ కుమార్ ఉన్నారు

ఆశా కార్యకర్తలపై పోలీసుల దౌర్జన్యం తగునా?

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ వచ్చిన ఆశా వర్కర్లపై పోలీసులతో దాడులు చేయించడం తగునా? అనినకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రశ్నించారు. బుధవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒకవైపు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేస్తూనే మరోవైపు క్షేత్రస్థాయిలో విశిష్ట సేవలందించే ఆశా వర్కర్లపై దాడులు చేయించడాన్ని తీవ్రంగా ఖండించారు. కరోనా కాలంలో సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలు అందించిన ఆశా వర్కర్లపై రేవంత్ సర్కార్ దమన కాండను చూసి ప్రతి ఒక్కరి గుండె కదిలిపోయిందన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందా... లేక కాంగ్రెస్ పార్టీ కౌరవ పాలన సాగుతుందా... అని ప్రశ్నించారు. ఆశా వర్కర్లలో తెలంగాణ తల్లి కనబడడం లేదా అన్నారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఆశాల గౌరవ వేతనం రూ. 1500 ఉంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వారి సేవలను గుర్తించి రూ.10 వేలకు వారి వేతనాన్ని పెంచిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, నాయకులు చిలువేరు ప్రభాకర్, చెట్టుపల్లి జానయ్య, యానాల లింగారెడ్డి, నోముల కేశవరాజు, పేర్ల కృష్ణకాంత్, పల్లె విజయ్, గుర్రం గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-క్లాక్‌టవర్



సంఘటిత అసంఘటిత రంగాల్లో ఎగుమతి దిగుమతి పనులు నిర్వహిస్తున్న హమాలీలందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ పట్టణ ఎగుమతి, దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు అవురేసు మారయ్య అనారోగ్యానికి గురికాగా అక్కలాయిగూడెంలో వారి స్వగృహంలో కలిసి ఆ యూనియన్ నుండి 50 వేల రూపాయల ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హమాలీ కార్మికులు అనారోగ్యాల గురైనప్పుడు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి నష్టపరిహారం లేకుండా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా హమాలీలకు పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద పెన్షన్ తదితర సౌకర్యాలు కల్పిస్తూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇండ్లు లేని హమాలి కార్మికులకు ప్రభుత్వం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నల్గొండ పట్టణ ఎగుమతి, దిగుమతి హమాలీ వర్కర్స్ యూనియన్ పట్టణ కార్యదర్శి కారింగ్ రవికుమార్, కోశాధికారి కె నాగరాజు, వీరబాబు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగులతో చర్చలు జరపాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నరేశ్, శంకర్

నవతెలంగాణ-క్లాక్‌టవర్



రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెబాట పట్టడంతో కేజీబివి పాఠశాలలో సిబ్బంది లేక పేద, మధ్యతరగతి విద్యార్థులు చదువులు నష్టపోయే ప్రమాదం ఉందని, వారితో చర్చలు జరిపి విధుల్లో చేరేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కారపు నరేశ్, కంభంపాటి శంకర్ అన్నారు. నాగార్జునసాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హాలియాకు వచ్చిన కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో ఎంతో గొప్ప సేవలు చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయ మైన సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ సమగ్ర శిక్ష ఉద్యోగులు లేకపోతే అధికారుల పని ప్రభుత్వ పని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుంటుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వేంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ రేషన్ చేస్తామని చెప్పిన మాటలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గుర్తుకు లేవా అని ప్రశ్నించారు. తక్షణమే సమగ్ర శిక్ష ఉద్యోగుల రాష్ట్ర నాయకులతో కలిసి ప్రభుత్వం చర్యలు సఫలంగా జరిపి వారిని విధుల్లోకి చేరే విధంగా ప్రభుత్వ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలు, సంక్షేమ హాస్టల్ లో నాణ్యమైన బియ్యం పంపకపోవడంతో ఫుడ్ పాయిజన్ అయి విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారన్నారు. నాణ్యమైన బియ్యాన్ని సప్లయ్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాగార్జునసాగర్ డివిజన్ అధ్యక్షా, కార్యదర్శులు జగదీష్ కోరే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఏపీ అధిక ధరలకు విక్రయించొద్దు



నవతెలంగాణ-చండూరు

మండలంలో ఫర్టిలైజర్స్ నిర్వాహకులు డీఏపీ అధిక ధరలకు విక్రయించరాదని మండల ఏవో చందన హెచ్చరించారు. బుధవారం మున్సిపల్ పట్టణంలో పలు ఫర్టిలైజర్ దుకాణాలు ఆమె తనిఖీ చేశారు. స్టాక్ వివరాలు, రిజిస్టర్లు, గోదాములు, ఎమ్మార్పీ ధరలు ఆమె పరిశీలించారు. కొంత మందికి అధిక ధరలకు విక్రయిస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఎవరైనా నిబంధనలను అధిగమించి నట్లయితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమె వెంట ఏఈఓ నాగార్జున ఉన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-క్లాక్‌టవర్

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరవధిక సమ్మె బుధవారం కొనసాగింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమ నిర్వాణాలు రాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ క్రాంతికుమార్ , రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్, గౌరవ సలహాదారులు డి. నీలాంబరి ,సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పుష్పలత , సాయిల్ , ఉపాధ్యక్షులు వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకే సీఎం కప్

నవతెలంగాణ-దామరచర్ల

గ్రామీణ స్థాయి లో క్రీడా నైపుణ్యాలు కలిగిన క్రీడాకారులను గుర్తించుటకు సీఎం కప్ దోహదపడుతుందని తహసీల్దార్ జవహర్ లాల్ పేర్కొన్నారు.దామరచర్ల లో సీఎం కప్ కబడ్డీ కో వాలీబాల్ లలో మండల స్థాయి క్రీడాకారుల ఎంపికను బుధవారం ప్రారంభించిన అనంతరం ఆయన వమాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలాజీ నాయక్, ప్రధానోపాధ్యాయులు బండ వెంకటరెడ్డి ,కోలా శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగలక్ష్మి, రామ్ రెడ్డి, షమీం అక్తర్, రాము, సతీష్, నాగేశ్వరావు , మస్థుల అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూర : మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో సీఎంకప్ క్రీడా పోటీలను ఎంపీడీవో ఉమాదేవి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల స్థాయి నుండి డివిజన్ స్థాయి, జిల్లా జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని మంచి భవిష్యత్తును పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ పావని,ఎంఈఓ తరిరాము, ఆయా పాఠాశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనం పెంచాలి

- మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి పోలే సత్యనారాయణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్




అసెంబ్లీ సమావేశాలలో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు వేతనం పెంచుతూ జీవో విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని పానగల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పథకంలో ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి కార్మికులకు సకాలంలో బిల్లులు రాక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక అనేక అవమానాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్మికులకు రూ.పదివేల వేతనం అమలు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16, 17 తేదీల్లో చలో కలెక్టరేట్ 48 గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా నాయకులు అద్దంకి నరసింహ మాట్లాడుతూ కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం, కాటన్ దుస్తులు డ్రెస్ కోడ్ గా,గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, దండ పుష్పలత, ఇందిర, చుక్క సైదమ్మ దాసరి ఎల్లమ్మ, తక్కెళ్ళ ఎల్లమ్మ పాల్గొన్నారు.

నేడు అంగన్వాడీ కేంద్రాలు మూసివేత

- సీడీపీఓకు వినతి

నవతెలంగాణ-నకిరేకల్



అంగన్వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 12న చలో హైదరాబాద్ కార్యక్రమం ఉన్నందున అంగన్వాడీ కేంద్రాలను మూసి ఉంచుతామని తెలుపుతూ నకిరేకల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు యూనియన్ ప్రతినిధులు బుధవారం సీడీపీఓ అంజు అస్రం, సూపర్వైజర్ సునీతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు యూనియన్ ప్రతినిధులు చౌడోజు సుభాషిని, ఎస్‌కె.లతీఫా మాట్లాడుతూ అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని, ఐసీడీఎస్ ప్రయివేటీకరణ ఆలోచనను ఉపసంహరించు కోవాలని, నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని, క్రచ్ సెంటర్స్ ఆలోచనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మినీ టీచర్స్ కు మెయిన్ టీచరుగా ప్రమోషన్ ఇచ్చి నేటికీ హెల్పర్ జీతాలు ఇవ్వడం అన్యాయమన్నారు. పెండింగ్‌లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల అద్దె బిల్లులు, గ్యాస్ సిలిండర్, కూరగాయల బిల్లులు, ఇతర బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కొండ సుజాత, కనుకుంట్ల సుజాత, గీతా కుమారి, కొండ నాగలక్ష్మి, చెవుగోని నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రికవరీ ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మండలంలోని అవంతీపురం గ్రామానికి చెందిన పలు కుటుంబాలకు మైక్రో ఫైనాన్స్ నిర్వాహకులు మాయమాటలు చెప్పి లోన్లు ఇప్పించి ఈఎంఐలు ఆలస్యమైతే రికవరి ఏజెంట్లు దుర్భాషలాడుతున్నారని ఏఐఎంఐ జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుఖ్ ఆరోపించారు. బుధవారం ఇబ్బందులకు గురి చేస్తున్న రికవరి ఏజెంట్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ సయ్యద్ మోసిన్, రాంబాబు, గణేష్, వెంకటరత్నం, హరిబాబు,తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య విద్యార్థులకు నాసా కిట్లు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



పట్టణంలోని కృష్ణ మానస కాలనీలోగల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులకు బుధవారం నాసా కిట్లను సిఐ వీరబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు వైజ్ఞానిక సాంకేతిక రంగాల్లో ప్రోత్సహానిస్తున్న శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. నేటి పోటీ సమాజానికి విద్యార్థులకు విద్యతోపాటు వైజ్ఞానిక రంగాల్లో అవగాహన అవసరం అన్నారు. కార్యక్రమంలో విద్యా సంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, కోఆర్డినేటర్ నాగేంద్ర, ఆర్ఐ సుజిత, డీన్ ఉపేంద్ర, నాసా ఇన్‌చార్జి ఇందు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ప్రభుత్వ హాస్టళ్లలో దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ -పెద్దవూర

స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి తన సొంత ఖర్చులతో నేడు నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ హాస్టల్ విద్యార్థి విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు జెడ్పి మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి,హాలియా మార్కెట్ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి మండల కేంద్రంలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు దుప్పట్ల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | డిసెంబర్ 12, 2024 | www.navatelangana.com

ఉచిత కంటివైద్య శిబిరం



నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు హైదరాబాద్‌లోని శంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మండల వైద్యాధికారి స్రవంతి ప్రారంభించారు. ఈ శిబిరంలో 56 మంది కంటి సమస్యలు ఉన్నవారు హాజరవగా.. 53 మందికి ఆపరేషన్ అవసరం ఉండడంతో వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తామని శంకర కంటి ఆసుపత్రి పిఆర్ఓ బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి రాజేష్, స్టాఫ్ నర్స్ సుజాత, హెచ్ఈఓలు చంద్రశేఖర్ రాజు, శ్రీనివాసులు, హెచ్ఎస్ సైదులు, శంకర ఆసుపత్రి వైద్యబృందం పాల్గొన్నారు.

14న జాతీయ లోక్‌అదాలత్



- సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై క్రాంతి కుమార్ పిలుపు

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 14న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నందున ఈ అవకాశాన్ని కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ జాతీయ లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసుల గురించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో, సివిల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూతగాదాలు, వివాహ, కుటుంబ కేసులు, వాహన ప్రమాదాలు, ఇతర కేసుల గురించి కోర్టులో సంప్రదించాలన్నారు. పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసులలో క్షణికావేశంలో విచక్షణ కోల్పోయి అవివేకంతో పట్టింపులకు పోయి కేసులు నమోదు చేసుకొని పంతాలకు పోకుండా, రాజీ పడే కేసులలో కక్షిదారులు రాజీపడి అన్నదమ్ముల్లా మెలగాలని,రాజీ మార్గమే రాజమార్గమని, ప్రతి ఒక కక్షిదారుడు జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



సొంతింటి కల సాకారంపై.. ఆశలు..



- ఇందిరమ్మ ఇండ్ల కోసం 'యాప్' సిద్ధం
- మొబైల్ యాప్‌లో దరఖాస్తుదారుల వివరాల నమోదు
- జిల్లాలో 3.09 లక్షల మంది దరఖాస్తుదారులు

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలుకు శరవేగంగా కసరత్తు సాగుతోంది. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తులను వడపోసిన అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో అసలైన లబ్దిదారులను గుర్తించేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి యాప్ ద్వారా సర్వేకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా జిల్లాలో ఇండ్ల లబ్దిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వే జోరుగా కొనసాగుతోంది.

రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయనుంది. మొత్తం గరిష్ఠంగా 4.50 లక్షల ఇళ్లను అందించాలనే లక్ష్యాన్ని పెట్టుకుంది. ఇంటి నిర్మాణానికి కనీసం 400 చదరపు అడుగుల స్థలం ఉండాలి. ఆ ప్రకారం నమూనాతో ప్రతి మండల కేంద్రంలో ఓ ఇండ్లు నిర్మించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. నమూనా ప్రకారం ఇల్లు ఏ విధంగా ఉంటుందో లబ్దిదారులు పరిశీలించి, నిర్మించుకోడానికి వీలుంటుందని సర్కార్ భావిస్తోంది. ఖచ్చితంగా ఇంటిని ఇలానే నిర్మించుకోవాలి అనేది ఏమీ లేదు. అయితే పేదలు ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షల డబ్బుతోనే ఇల్లు నిర్మించుకునేందుకు ఈ నమూనా ఉపయోగపడుతుంది. 400 చదరవు అడుగుల కంటే అధికంగా స్థలం ఉన్నవారు సర్కార్ ఇచ్చే డబ్బుతో పాటు అదనంగా ఖర్చు చేసి, తమకు నచ్చినట్లు ఇళ్లు నిర్మించుకోవచ్చని అధికారులు తెలిపారు. ఇంటి నిర్మాణంలో రెండు గదులు, వంటగది, బాత్రూం మాత్రం కచ్చితంగా ఉండాలని అధికారులు పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం దరఖాస్తుదారుల వివరాల సేకరణకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం ప్రారంభించిన 'ఇందిరమ్మ ఇండ్లు' యాప్ ను పంచాయతీ కార్యదర్శులు, వార్డు అధికారులు డౌన్లోడ్ చేసుకున్నారు. ఈ యాప్ లో దరఖాస్తుల పూర్తి సమాచారం నమోదు చేసేందుకు గాను వారు ఇంటింటి బాట పట్టారు.

జిల్లాలో 3,09,068 దరఖాస్తులు.. తొలి విడతలో 14,000 ఇండ్లు..

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాపాలన ద్వారా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు లను స్వీకరించింది. జిల్లాలో దాదాపు 3,09,068 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో గ్రామీణ ప్రాంతంలో 2,50,684 మంది, అర్బన్ ప్రాంతంలో 58,378 మంది ఉన్నారు. ఈ పథకం కింద పూర్తి రాయితీతో రూ.5 లక్షలు మంజూరు చేయనుంది. నిర్మాణ దశలను బట్టి బిల్లు విడుదల చేస్తారు. ప్రతీఅసెంబ్లీ నియోజకవర్గానికి ఏడాదికి 3,500 ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించింది.ఈ లెక్కనా జిల్లాలో ఉన్న సూర్యాపేట, తుంగతుర్తి,కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాలకు 3500 చొప్పున 14000 ఇండ్లు మంజూరు కానున్నాయి.వివరాల సేకరణ అనంతరం ఇళ్లు మంజూరు చేస్తారు.దరఖాస్తుదారుల వివరాలను గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు,వారు లేని గ్రామాల్లో ఐకేపీ సీసీలు, మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు నమోదు చేయనున్నారు.



యాప్‌లో నిక్షిప్తం..

యాప్‌లో ఉన్న దరఖాస్తు దారుని ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ఫొటోను తీస్తున్నారు. ఇంటి లోపలి భాగం, పైభాగం ఫొటోలను యాప్లో అప్లోడ్ చేస్తున్నారు. దరఖాస్తుదారు ఇంటి నిర్మాణానికి స్థలం ఉంటే ఫొటో సేకరిస్తున్నారు. అందుకు సంబంధించిన డాక్యుమెంట్ ఫొటో తీస్తున్నారు. గతంలో ఏదైనా ప్రభుత్వ పథకం ద్వారా లబ్ధిపొందారా అనే వివరాలు సేకరిస్తున్నారు. అయితే దరఖాస్తుదారులు మొబైల్ నెంబర్, కరెంట్ బిల్లు, ఆధార్ కార్డు, అడ్రస్ ప్రూఫ్, పాన్ కార్డు, రేషన్ కార్డు, ఇంటి స్థలానికి సంబంధించిన ఫొటో, డాక్యుమెంట్లను యాప్‌లో అప్లోడ్ చేస్తున్నారు. వీటి తోపాటు విచారణ సమయంలో లబ్ధిదారుడికి మూడు, నాలుగు చక్రాల వాహనాలు, ట్రాక్టర్, వ్యవసాయ పరికరాలు ఉన్నాయా, లేవా ? అనేవి పరిశీలిస్తారు.

కుటుంబంలో ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి ఉన్నారా..? ఆస్తి పన్ను చెల్లిస్తున్నారా ? దాంతో పాటు గతంలో ప్రభుత్వ పథకం ద్వారా ఇల్లు మంజూరు అయిందా అనే వివరాలను సమగ్రంగా సేకరించనున్నారు. అదేవిధంగా దరఖాస్తు దారుడు తప్పని సరిగా తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండాల్సి ఉంటుంది. స్వంతస్థలం ఉన్న రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్, సాదా బైనామా, గవర్న మెంట్ ఇచ్చిన పట్టా పేపర్లు వున్న వారు అర్హులుగా ప్రభుత్వం పేర్కొంది. అంతేకాకుండా స్వంత ఇల్లు లేకుండా.. సొంత స్థలం ఉన్న వారు అర్హులు. లబ్దిదారుడు స్థానిక నివాసి అయ్యి ఉండాలి. పట్టణంలో ఉన్న వారు ఖాళీ స్థలం కలిగి ఉండాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. అదేవిధంగా గ్రామాలలో స్థలం ఉండి పట్టణంలో ఇంటి కోసం దరఖాస్తు చేస్తే అనర్హులు అని తెలిపారు.

పూరి గుడిసె, పెంకుటిల్లు, రేకుల ఇల్లు, సిమెంట్ గోడలు ఉండి స్లాబ్ లేకుండా వున్న ఇల్లు వారు కూడా అర్హులేనని అధికారులు పేర్కొంటున్నారు. అద్దె ఇండ్లలో వున్నవారు, అవివాహిత స్త్రీలు, విడోలు అర్హులని తెలిపారు. ఇల్లు లేకుండా స్థలము వున్నవారు అర్హులని అదేవిధంగా దరఖాస్తు చేసిన లబ్దిదారుని ఇంటిలో కుటుంబ సభ్యుల ఎవరిపేర డాక్యుమెంట్లు వున్న వారు కూడా అర్హులేనని జిల్లా అధికారులు తెలిపారు. లబ్దిదారుల గుర్తింపులో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీలలో వార్డుల్లో వార్డు అధికారి ద్వారా ఈ సర్వే నిర్వహిస్తున్నారు. సర్వే అంశాల ఆధారంగానే ఇందిరమ్మ ఇళ్లకు అర్హులు అనే విషయం తేలనున్నది. దాని ఆధారంగా ఇంటి నిర్మాణానికి మంజూరు చేయనున్నారు.

సరిహద్దు చెక్‌పోస్టుల్లో పటిష్ట నిఘా

- రూరల్ సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన ఐజీ



నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టులు పూర్తి నిఘాతో పనిచేస్తాయని ఐజీ సత్యనారాయణ అన్నారు. బుధవారం పట్టణంలోని సబ్ డివిజన్ పరిధిలోని రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్కిల్ పరిధిలో సీఐ రజితారెడ్డి ఐదు పోలీస్ స్టేషన్లలో లా అండ్ ఆర్డర్ మెయింటెనెన్స్ కానీ, క్రైమ్ కంట్రోల్ గాని, క్రైమ్ డిటెక్షన్‌లో సమర్థవంతంగా పనిచేస్తున్నట్లు ఇన్స్పెక్షన్‌లో తేలినట్లు తెలిపారు. రూరల్ సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లు బోర్డర్‌లో ఉన్నాయన్నారు. దీనివలన ఆంధ్ర తెలంగాణ సరిహద్దులు దాటుకుంటూ అనేక వాహనాలు తిరుగుతున్నాయన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి రూ.500 బోనస్ సన్న బియ్యంపై ఇవ్వడం జరుగుతుంది. కావున ఇతర రాష్ట్రాల నుండి మన రాష్ట్రంలోకి ఎక్కువ ధాన్యం దిగుమతి అయ్యే అవకాశాలు ఉండటంతో చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వచ్చిన వాటిని కూడా పోలీస్‌శాఖ ఇతర శాఖలతో కలిసి వాహనాలను వెనుకకు పంపడం జరిగిందన్నారు. అదేవిధంగా ఏఓబిలోని సిలేరు, మల్కానగిరి, కొరపుట్ జిల్లాల నుండి గంజాయి ఉధృతంగా వచ్చేది. అక్కడ కూడా రెండు ప్రభుత్వాలు చెక్‌పోస్టులను పటిష్టంగా ఏర్పాటు వలన చాలావరకు తగ్గిందని చెప్పవచ్చు అన్నారు. ఇటీవల ఆంధ్రకు చెందిన నరసింహారావు, ఖమ్మం జిల్లాకు చెందిన జగదీష్‌లపై పీడీయాక్ట్ పెట్టడం జరిగిందన్నారు. అయినప్పటికీ ముతక బియ్యం అన్న సాకు తోటి గల్లీ ఏజెంట్లనుండి పెద్ద మొత్తంలో భారీ ఎత్తున సూత్రధారులు పాత్రధారులు గా అవతరించి దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆరుగురిని అదుపులోకి తీసుకున్నామన్నారు. రమేష్, శంకర్, బిక్షపతి, శివకుమార్, మిర్యాలగూడలో ఒకపీడి యాక్ట్ అయ్యిందన్నారు. ఆంధ్రా నుండి వచ్చే గంజాయిని, స్మగ్లింగ్ కు సంబంధించిన వి తెలంగాణ నుండి వెళ్లే రేషన్ బియ్యాన్ని రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్‌పోస్టు వద్ద పూర్తి నిగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వారి వెంటఅడిషనల్ ఎస్పి మేక నాగేశ్వరరావు, డిఎస్పి శ్రీధర్ రెడ్డి, టౌన్ సీఐ రాము, రూరల్ సీఐ రజిత రెడ్డి, ఎస్సైలు అంతిరెడ్డి, అనిల్ రెడ్డి, రాంబాబు గౌడ్, పరమేష్, నవీన్ కుమార్, రంజిత్ రెడ్డి, ఎస్బి సిఐ నాగభూషణరావు, ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ పాల్గొన్నారు.

తెలంగాణ భక్తుల పట్ల వివక్ష తగదు

- ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్స్ తూముల వెంకటేశ్వర్లు గిరిజ

నవతెలంగాణ-హుజూర్ నగర్

తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తెలంగాణ ప్రభుత్వ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను ఆమోదించకపోవడం తెలంగాణ భక్తుల పట్ల వివక్ష చూపినట్లే అవుతుందని ఆర్ట్ ఆఫ్ లివింగ్ రాష్ట్ర ఆర్గనైజర్స్ తూముల వెంకటేశ్వర్లు గిరిజ అన్నారు. బుధవారం స్థానికంగా జరిగిన విలేఖరులతో వారు మాట్లాడుతూ గత కొన్ని దశాబ్దాలుగా ఉన్న సంప్రదాయాలను పద్ధతులను గత వైఎస్ఆర్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న చంద్రబాబు ప్రభుత్వం బోర్డు గత సంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు. ఈ విషయమై తెలంగాణ మంత్రులు ప్రజాప్రతినిధులు గత సంవత్సర కాలంగా పలుమార్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినప్పటికీ పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. ఇటీవల హైదరాబాద్ వచ్చిన టిటిడి బోర్డు చైర్మెన్ బిఆర్ నాయుడును మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే హరీష్‌రావు కలసి తెలంగాణ ప్రజా పతినిధుల సిఫారసు లేఖలను తెలంగాణ భక్తుల విఐపి దర్శనానికి అనుమతించాలని విజ్ఞప్తి చేసినట్లు వారు గుర్తు చేశారు. టిటిడి బోర్డు చైర్మెన్ ఏపీ ముఖ్యమంత్రితో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించి నెల రోజులు దాటినా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ విషయమై తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో చర్చించి సరైన నిర్ణయం తీసుకొని తెలంగాణలో ఉన్న నాలుగున్నర కోట్ల భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా చూడాలన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం చేయూత

- డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు



నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఇందిరా మహిళ శక్తి పథకంలో భాగంగా కొత్త కొత్త పథకాలను అమలు చేసి మహిళల ఆర్థికాభివృద్ధికి చేయూతనందిస్తోందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ, డిసిఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తూర్పుగూడెం గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సహకారంతో శ్రీశక్తి ఉపాధి యోజన పథకం కింద మంజూరైన కోళ్లఫామ్‌కు ముగ్గుపోసి ప్రారంభించి మాట్లాడారు. ఈ మేరకు ఇంటి వద్దే స్వయం ఉపాధి ద్వారా మహిళలకు ఆర్థిక ప్రయోజనం పొందేలా పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని అన్నారు. ఈ పథకాన్ని ఎంపిక చేసి ప్రతి మండలంలోని 100 మంది డ్వాక్రా మహిళా సంఘాలకు, ఆయా సభ్యులకు అమలు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలకు ఎన్ని కావాలంటే అన్ని కోడిపిల్లలు కొనుగోలు చేసుకుని పెంచుకునే సదుపాయాన్ని ఈ పథకం ద్వారా కల్పించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రోత్సాహం, సబ్సిడీ, రుణాలు అందించడం ద్వారా డ్వాక్రా మహిళా సంఘాలకు పెరటి కోళ్ల పెంపకాన్ని ప్రభుత్వం అందిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కృష్ణయ్య, ఏపిఎం రాంబాబు, సిసి యాదగిరి, సిఎఫ్ నర్మద,సి ఎఫ్ నర్సింగ్, ఈసీ భిక్షం, టెక్నికల్ అసిస్టెంట్లు దుర్గయ్య, శ్రీను, ఎఫ్ఏ పద్మ కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

మోహన్ బాబుపై చర్య తీసుకోవాలి

- టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు



నవతెలంగాణ-హుజూర్‌నగర్

జర్నలిస్టులపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబుపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి డీఏఓ ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పనిచేస్తున్న జర్నలిస్టులపై ఇటీవల దాడులు పెరిగాయని ఇది ఆందోళన కలిగించే పరిణామం అన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించి రక్షణ కల్పించాలన్నారు. జర్నలిస్టులపై దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు దేవరం రామిరెడ్డి దేవరం వెంకట్ రెడ్డిశ్రీనివాసాచారి రావుల రాజు దొంతగాని రాజా రమేష్ పిల్లలమర్రి శ్రీనివాస్ ఇందిరాల రామకృష్ణ కొమరాజు అంజయ్య కిత సుధాకర్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎస్): కుటుంబ తగాదాలతో పోలీస్‌లకు పిర్యాదు చేసుకొని ఘర్షణ సృష్టించుకున్న సినీ నటుడు మంచు మోహన్ బాబు వార్త కవరేజ్‌కి వచ్చిన జర్నలిస్టులపై అమానుషంగా దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మండల జర్నలిస్టులు బుధవారం నిరసన తెలిపారు. రెవిన్యూ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో మోహన్‌బాబుపై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని మరోసారి జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారికి గుణపాఠాలు కావాలని కోరారు. అనంతరం రెవిన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు భూపతి రాములు, జలగం మల్లేష్, దేవరకొండ సుందర్, ఎరుకల సైదులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: జర్నలిస్టుపై దాడి చేసిన సినీ నటుడు మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం విలేకరుల సమక్షంలో తిరుమలగిరి తహసీల్దార్ హరి ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, చాంద్ పాషా కొమ్ము ప్రవీణ్, రాములు నాయక్, గూడ నాగరాజు, పోత రాజు మల్లేష్, లింగాల సురేష్ పోతరాజు కృష్ణ తదితరులున్నారు.

దరఖాస్తులను పరిశీలించిన ఆర్డీఓ

నవతెలంగాణ-మునగాల



మండలంలోని నారాయణగూడెం మరియు కృష్ణానగర్ గ్రామాలలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై నిర్వహిస్తున్న మొబైల్ ఆప్ విచారణలను కోదాడ ఆర్డీఓ సూర్య నారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను విచారణ జరుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, పంచాయతీ కార్యదర్శులు రజిత,సైదులు, పాల్గొన్నారు.

లబ్దిదారులే దుష్ప్రచారం చేయడం సరికాదు

- కాంగ్రెస్ సేవ్‌దళ్ నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు



నవతెలంగాణ-నూతనకల్

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా రూ.2 లక్షల వరకు ఉన్న రైతుల రుణమాఫీ అమలు చేసిందని రుణమాఫీ లబ్ధి పొందిన వారే ఉద్దేశపూర్వకంగా చిల్లర రాజకీయాలు చేస్తూ ఎమ్మెల్యేను అడగడం సరికాదని కాంగ్రెస్ సేవా దళ్ నియోజకవర్గ అధ్యక్షుడు పాల్వాయి నాగరాజు విమర్శించారు. బుధవారం మండల పరిధిలోని వెంకేపెల్లి లో విలేకరులతో మాట్లాడుతూ మాజీ శాసనసభ సభ్యులు బిఆర్ఎస్ నాయకులు రుణమాఫీలో లబ్ధి పొందిన కొంతమంది మహిళ రైతుల చే స్థానిక శాసనసభ సభ్యులు మందుల సామెల్ ని రుణమాఫీ కాలేదని నిలదీసి అడగడం సరికాదని వారన్నారు, అడిగిన మహిళా రైతుల పేర్లను రుణమాఫీ లిస్టులో విచారణ చేస్తే వారి వారి పేర్లు వారి కుటుంబ సభ్యులకు మాఫీ లిస్టులో ఉన్నాయని, వారు రుణమాఫీలో లబ్ధి పొందినట్లు నిరూపణ అయిందని కూడా అన్నారు. ఇలాంటి రైతులచే చిల్లర రాజకీయాలు చేస్తూ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టించడం హేయమైన చర్య అని వారన్నారు గత శాసనసభ సభ్యులు అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలతో ఘోర పరాజయమయ్యారని వారు గుర్తు చేశారు. నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ ప్రజా పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లబ్దిదారులు విమర్శించడం మానుకొని సమగ్ర అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు సై రెడ్డి సుధీర్ రెడ్డి, పాల్వాయి రవీందర్ సోమయ్య నరసయ్య కొమ్ము ముత్తయ్య యానాల సురేందర్ రెడ్డియి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

కృషి పట్టుదలతో.. విజయం సొంతం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



విద్యార్థులు చదువు పట్ల ఆసక్తి పెంపొందించుకొని కృషి పట్టుదలతో చదివితే విజయాలు సొంతమవుతాయని శ్రీ చైతన్య టెక్నో పాఠశాల డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత అన్నారు. పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో 10/10 మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత మాట్లాడుతూ విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆధునికంగా విద్యా వ్యవస్థలో వస్తున్న అనేక నైపుణ్యాలను పెంపొందించి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం పాఠశాలలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణ, డిఎస్ ప్రేమ్ సాగర్, సి బ్యాచ్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

బోర్డర్ చెక్పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు

- సీఐ చరమంద రాజు

నవతెలంగాణ-మఠంపల్లి



మట్టపల్లి కృష్ణా నదిపై ఉన్న వంతెన వద్ద సరిహద్దువద్ద చెక్‌పోస్ట్ లో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తామని సీఐ చరమంద రాజు అన్నారు. బుధవారం చెక్‌పోస్ట్‌వద్ద ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద నలుగురు పోలీసులను ఏర్పాటు చేసి.నిఘా పటిష్టం చేస్తామన్నారు.తెలంగాణ ప్రాంతం నుండి ఆంధ్ర ప్రాంతానికి, ఆంధ్ర నుండి తెలంగాణ ప్రాంతానికి ఎటువంటి అక్రమ రవాణా జరక్కుడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు.

పక్కదారి పడుతున్న అంగన్వాడీ సరుకులు

- సక్రమంగా విధులకురాని అంగన్వాడీ టీచర్.. తల్లిదండ్రులు సీపీడీఓకు ఫిర్యాదు



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

ప్రభుత్వం పసిపిల్లల కోసం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పోషకాహార సరుకులు పక్కదారి పడుతున్నాయి. స్థానికంగా ఉండకుండా వారానికి రెండు మూడు సార్లు వచ్చి విధులు నిర్వహించే అంగన్వాడీ టీచర్‌లు పిల్లలకు చెందాల్సిన బియ్యం, కోడిగుడ్లను బయటికి అక్రమంగా తీసుకెళ్తున్నారని ఆత్మకూర్ ఎస్ అంగన్వాడీ-3 కేంద్రం పిల్లల తల్లిదండ్రులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో బుధవారం అంగన్వాడీ సూపర్వైజర్ అన్నపూర్ణ విచారణ చేపట్టారు. సూపర్ వైజర్ అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలో అదనంగా ఉన్న బియ్యం వేరే రూమ్‌లో ఉండడం, కోడిగుడ్లు దాచిపెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇతర కేంద్రాలకు బదులు ఇస్తున్నట్లు చెప్పి బియ్యం పక్కదారి మళ్లిస్తున్నారణీ ఆరోపించారు. విధులకు రాకుండా ఒకే రోజు హాజరు రిజిస్టర్‌లో సంతకాలు చేసుకోవడం గుర్తించారు. అదనంగా ఉన్న 70 కిలోల బియ్యానికి లెక్క చెప్పకపోవడంతో టీచర్ పద్మకు అంగన్వాడి సూపర్వైజర్ అన్నపూర్ణ మెమో జారీ చేశారు. ప్రతిరోజు ఆలస్యంగా వస్తుందని తల్లిదండ్రులు పిర్యాదు చేయడంతో ఈనెల వారం రోజుల జీతాన్ని కట్ చేస్తామని సూపర్వైజర్ తెలిపారు. పైఅధికారుల పర్యవేక్షణలోపంతో అంగన్వాడీ టీచర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని స్థానికంగా ఉండకుండా ప్రతిరోజు ఖమ్మం దగ్గర మామిల్లగూడెం నుంచి ఆలస్యంగా వస్తున్న పద్మ వచ్చే నెల నుంచి స్థానికంగా ఉండకపోతే పూర్తి జీతం కట్ చేస్తామని హెచ్చరించారు.

కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలి

- కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

గీతకార్మిక వృత్తిలో ప్రమాదాల నివారణకు కల్లుగీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు అన్నారు. బుధవారం మండలంలోని వివిధ గ్రామాలలో గీత కార్మికుల కుటుంబాల సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాటమయ్య రక్షణ కవచం పేరుతో సేఫ్టీ కిట్టును జూలై 14వ తేదీన లస్కర్‌గూడలో గీత కార్మికులతో సభ నిర్వహించి విడుదల చేశారన్నారు. ఈ ఐదు నెలల కాలంలో సూర్యాపేట జిల్లాకి 785 మందికి మాత్రమే ఎలా వాడాలో ట్రైనింగ్ ఇప్పించి ఈ రక్షణ కవచం పంపిణీ కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గలకు 385 మందికే ఇచ్చారన్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే సభ్యత్వం కలిగిన వాళ్లు 25,299 మంది ఉన్నారు. సభ్యత్వం లేకుండా వృత్తి చేసే వాళ్ళు కూడా పెద్ద సంఖ్యలో ఉన్నారు. వచ్చిన గ్రామాలలో రెండు మూడు మాత్రమే ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగాని బిక్షం జైరిపోతుల కృష్ణ నోముల వెంకన్న వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్షులు బుడిగె లింగయ్య కాట్ల వెంకన్న మద్దెల సైదులు గోధుల ఉపేందర్ కొప్పు రామచంద్రు కాసాని సత్తయ్య మూల ఎల్లయ్య బీసు భిక్షం బత్తుల వెంకన్న బట్టిపల్లి పాల్గొన్న చౌగాని దుర్గయ్య రాచకొండ గోవర్ధన్ వచ్చాయి యాదగిరి గునుగుంట్ల మల్సూరు గంధం సత్యం తండ రాములు మోరిగాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు



నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

పలు దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర దొంగ బుధవారం ఆత్మకూరు ఎస్ పోలీసులకు పట్టుపడ్డాడు. సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్ ఆత్మకూరు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. మండల పరిధిలోని నశీంపేట బస్టాప్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న చివ్వెంల మండలం బండమీది చందుపట్లకు చెందిన బొందికోళ్ల సైదులును బుధవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేయగా పలు ఇండ్లలో చోరీకి పాల్పడి బంగారు ఆభరణాల తో పాటు నగదు ను అపహరించినట్లు తెలిపారు. ఖమ్మం,నేలకొండపల్లి, ఉమ్మడి నల్లగొండ, నకిరేకల్ చిట్యాల మాధుగులపల్లి రాచకొండ కమీషనరేట్ పరిధిలో నీ మీర్ పేట ప్రాంతాల్లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఇతని వద్ద ద్విచక్ర వాహనం, మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, సుమారు నాలుగుతులాల వెండి వస్తువులను స్వాధీనపరుచుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీకాంత్ గౌడ్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

16న మండల స్థాయి క్విజ్ పోటీలు

- మాజీ ఎమ్మెల్యే గాదరి జన్మదినం సందర్భంగా పోటీలు
- విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్ పిలుపు



నవతెలంగాణ-తుంగతుర్తి

మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ జన్మదినం సందర్భంగా ఈనెల 16న మండల స్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తుంగతుర్తి మాజీ ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ గురుకుల పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ప్రతి పాఠశాల నుండి ఒక్క టీం కి అవకాశం(6వ తరగతి నుండి పదవ తరగతి వరకు) ప్రతి క్లాస్ నుండి ఒకే ఒక విద్యార్థి పాల్గొనవలసి ఉంటుంది, టీంలో ఐదుగురు సభ్యులు ఉండాలి. ప్రశ్నలు తెలుగు ఇంగ్లీష్ మీడియంలలో ఉంటాయని తెలిపారు. వేదిక మండల కేంద్రంలోని డిఆర్ఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల. తెలుగు, గణితం, ఫిజికల్ సైన్స్, బయాలజీ, సోషల్, జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్, స్పోర్ట్స్, అబ్రివేషన్స్, సినిమా రౌండ్, ఫోటో పజిల్, రాపిడ్ రౌండ్ నిర్వహించబడతాయన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికిప్రథమ బహుమతి రూపాయలు 3016,ద్వితీయ బహుమతి. రూపాయలు 2016, తృతీయ బహుమతి రూపాయలు 1016 ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాల కోసం 9010000405, 9440442098 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

ప్రభుత్వ విప్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-భువనగిరి

జాగృతి అధ్యక్షురాలు కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో వినాయక చౌరస్తా వద్ద బుధవారం ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి మాజీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సుజిత్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచు అయిన కవితను లిక్కర్‌కు సంబంధించిన అసభ్య పదజాలంతో మహిళను కించపరుస్తూ మాట్లాడటం యావత్ తెలంగాణ మహిళలను కించపరచడంలాంటిందన్నారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు తంగళ్లపల్లిశ్రీకాంత్,మంచాలసంతోష్,మచ్చచక్రవర్తి,ఆకుల నరేష్,పోతంషెట్టి శ్రీకాంత్,రిజ్వాన్,బర్ల ప్రమోద్,శివసాయినాథ్, భాను,సురేష్, నితీష్, రత్నపురం శ్రీకాంత్,మహేందర్,అజయ్, మొహమ్మద్ పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి శ్రీశైలంగౌడ్ రోడ్డు యాక్సిడెంట్‌లో ప్రమాదానికి గురికాగా, ఆయన కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఆయనకుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓరుగంటి రమేష్‌గౌడ్, బొమ్మరపు బాలరాజ్, పండుగ కిరణ్, గంజి సందీప్, ఎస్‌కె.యాకుబ్, హైమద్, రాంపల్లి మల్లేష్, కోట గోవర్ధన్, ఎస్కే షరీఫ్, ఓరుగంటి హరికృష్ణ, ర్యాకల నరసింహ, ఉడుత రాజు, ఓరుగంటి కృష్ణ, బిట్కూరి భిక్షపతి పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు రుణాల మంజూరుపై దృష్టి సారించాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మహిళా సంఘాలకు ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రుణాల మంజూరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ హనుమంత రావు అన్నారు. బుధవారం రోజు మినీ మీటింగ్‌హాల్‌లో బ్యాంకర్లతో డీసీసీ సమావేశం నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలకు, ఎస్సీ కార్పొరేషన్ బ్యాంకు లింకేజీ రుణాలు పెండింగ్ పెట్టకుండా మంజూరు చేయాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఇందిరా క్రాంతి వంటి ప్రాధాన్యత గల పథకాల కింద రుణాలను శీఘ్రంగా అందించాలని తెలిపారు. ఇందిరా మహిళాశక్తి సంఘాల ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే ప్రభుత్వ



సంకల్పానికి బ్యాంకులు సహకారాలు అందించాలని అన్నారు. సామాజిక, ఆర్థిక స్థిరత్వం సాధించడంలో మహిళల పాత్రను పెంపొందించేందుకు రుణాలు అందించాలని పేర్కొన్నారు. రుణాలను ఇచ్చే ప్రక్రియలో పారదర్శకత, వేగం అవసరమని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా మోడల్ సీఎస్‌సీ కేంద్రాలనుప్రవేశపెట్టాలని ఆదేశించారు. బ్యాంకులు, రుణగ్రహీతల మధ్యసమన్వయానికి ప్రాధాన్యం ఇచ్చి, అవసరమైన చోట ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకోవాలని సూచించారు. రుణాలమంజూరులో సమస్యలు ఎదురవుతున్న చోట వాటిని వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత బ్యాంకులదేనన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ గంగాధర్,జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య నిర్వహణధికారి శోభారాణి ,లీడ్ బ్యాంకు మేనేజర్ శివరామకృష్ణ,ఆర్‌బీఐ ఆఫీసర్ దెబోజిత్, నాబార్డ్ డీడీఎం వినయ్ ,జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కృష్ణా , పీడీ మెప్మా రమేశ్, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం మెస్‌చార్జీలు పెంచి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన వంట కార్మికులకు మెనూ ప్రకారం మెస్‌చార్జీలు పెంచి, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి గోరేటి రాములు, ఎండి ఇమ్రాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో మెస్ చార్జీలు పెంచాలని కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఏఓ జగన్ మోహన్‌కు, విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ వెంకటరమణలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెస్‌చార్జీలు పెంచకుండా మెనూ ప్రకారం 2రకాలకూరలు, 3 కోడిగుడ్లను నాణ్యమైన భోజనం కార్మికులు ఎలా వండి పెడతారని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాగుల వసంత, ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు అనసూర్య, నిర్మల, సంధ్య, లక్ష్మీ, మమత, పద్మ, శ్యామ్, వీరస్వామి, వాణి, కృష్ణ, ఎల్లమ్మ శ్వేత, బుచ్చయ్య, అండాలు, కృష్ణవేణి, సుగుణ పాల్గొన్నారు.



'అమాయక ప్రజల భూములను లాక్కోవడం అన్యాయం'

నవతెలంగాణ-బొమ్మలరామారం

గ్రామాల్లో ప్రభుత్వభూములు అన్యక్రాంతం అయిపోయిందని, మాయమాటలు చెప్పి గిరిజన భూములు లాక్కున్నారని, ప్రభుత్వం దున్నుకోవడానికి ఇచ్చిన భూములు లీజు పేరుతో లాక్కోవడం జరుగుతుందని లంబాడీ హక్కుల పోరాట సమితి యాదాద్రి జిల్లా అధ్యక్షులు భూక్యాసంతోష్‌నాయక్ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. తిరుమలగిరి, బొమ్మలరామారం, నాగినేనిపల్లి, జియపల్లి, రంగపూర్, జలాల్‌పూర్, అంకిరెడ్డిపల్లి, పర్వతపూర్ వివిధ గ్రామాల్లో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అయిపోయాయన్నారు. ప్రభుత్వం దున్నుకోవడానికి ఇచ్చిన లావణి భూములను లీజు పేరుతో లాకుంటున్నారన్నారు. ఆధారాలు లేకుండా తెల్ల కాగితం మీద సంతకాలు తీసుకొని వాళ్ళు ఎకరం అమ్మితే, నాలుగెకరాలు కబ్జా చేస్తున్నారన్నారు. నష్టపోయిన గిరిజనులకు భూములు అందజేయాలని కోరారు. లేనిపక్షంలో భారీ ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని రెడ్లరేపాకకు చెందిన కందుల కృష్ణమూర్తికి ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అతనికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ చెక్కును ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాద లావణ్య శంకర్‌గౌడ్, కందుల జంగయ్య ఉక్కర్తి స్వామి తదితరులు పాల్గొన్నారు.



రమాదేవి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పాశికంటి రమాదేవి కుటుంబాన్ని బుధవారం పద్మశాలి చేయూత సభ్యులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తక్షణ సహాయంగా 50 కేజీల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయూత సభ్యులు డాక్టర్ మురహరి, చిక్క శ్రవణ్‌కుమార్, డాక్టర్ సిహెచ్ .వెంకటయ్య, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జెల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ మార్కెట్ చైర్మెన్ పదవి ఎస్సీ మాలకు ఇవ్వాలి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవిని ఎస్సీ మాల నర్సింహకు ఇవ్వాలని బుధవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని చేపూరి నర్సింహ కలిసి కోరారు. మునుగోడు నియోజకవర్గంలో ఎస్సీ మాలలు దాదాపు 25 వేల ఓటర్లు ఉన్నారని నరసింహ గుర్తు చేశారు. ఎస్సీ మాలలు ఎప్పుడూ కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్నారని గుర్తు చేశారు. శేపూరి నరసింహ సొంత ఊరు నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామమైన చౌటుప్పల్ పట్టణంలోనే నివాసం ఉంటున్నారని చెప్పారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో ఇప్పటివరకు ఎస్సీ మాలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇప్పటివరకు ఇవ్వలేదని గుర్తు చేశారు. ఈసారైనా చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఇవ్వాలని చేపూరి నరసింహ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కలిసి పూర్తి వివరాలు ఇచ్చారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ తల్లికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కేసీఆర్ నేతృత్వంలో 2007 వ సంవత్సరంలోనే కవులు ,కళాకారులు , ఉద్యమంలో పాల్గొన్న పలువురు ప్రముఖులు ఉద్యమంలో ఉన్నప్పుడే, తెలంగాణ తల్లి విగ్రహం ఉన్నతంగా, ధనికురాలిగా రూపురేఖలు తీర్చిదిద్దడం జరిగిందని గుర్తు చేశారు. ఉద్యమానికి స్ఫూర్తికి నింపారన్నారు. దీనికి విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని పూర్తిగా పేద రాలిగా చూపిస్తూ తయారు చేశారని, తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ మురహరి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కసగళ్ళ అనసూర్య,మాజీ సర్పంచులు ఎసిరెడ్డి మహేందర్ రెడ్డి, కోటగిరి ఎడారి, కొలుపుల హరినాథ్,కందుల రామన్, రచరాం నరసయ్య,మొరిగడి అశోకు, కంతి మహేందర్,బీజాని బాలరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అయ్యప్ప పడిపూజలో మాజీ ఎంపీ

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ మండలంలోని నేలపట్ల గ్రామంలో బుధవారం నిర్వహించిన పబ్బు ధనుంజయ గురుస్వామి 18వ మెట్టు అయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమంలో భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ బుధవారం పాల్గొన్నారు. బూర నర్సయ్యగౌడ్‌ను గురుస్వాములు బొబ్బిళ్ళ మురళి,పబ్బుకుమార్,గోషిక రాజేందర్,కొడెం రాములు,పబ్బు వంశీగౌడ్, నాగరాజుగౌడ్ తదితరులు ఘనంగా సన్మానించారు.

సాగునీరుతో పల్లెలు సస్యశ్యామలం

- ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గోదావరి జలాలతో ఆలేరు నియోజకవర్గంను సాగునీరుతో సస్య శ్యామలం చేస్తున్నారని పీఏసీఎస్ డైరెక్టర్, యాదగిరిగుట్ట మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏమాల యేలేందర్‌రెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు కళ్లెం విజయ



జహంగీర్‌గౌడ్ అన్నారు. బుధవారం, యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట, ఆలేరు నియోజకవర్గ భగీరథుడు బీర్ల ఐలయ్య చొరవతో మాసాయిపేట వలిగొండ చెరువు అలుగు పోస్తున్న సందర్భంగా బీర్ల ఐలయ్య చిత్రపటానికి పూలమాలలేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఆలేరు నియోజకవర్గంలో ఎడారిగా ఉండేదని, బీర్ల ఐలయ్య చొరవతో నియోజకవర్గంలోని గ్రామాలలో దాదాపు అన్ని చెరువులను నీరుతో నింపుతుండడంతో గ్రామాలు సస్యశ్యామలంగా మారుతున్నాయన్నారు. గ్రామీణ ఉపాధికి డిమాండ్ పెరిగి, రైతుకూలీలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. భూగర్భజలాలు, చెరువులలో నీరు ఉండడంతో గ్రామీణ యువత కూడా ఆధునిక టెక్నాలజీతో వ్యవసాయ ఉత్పత్తులను పెంచి, తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుదన్నుగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండినసీరుద్దీన్, యాకూబ్, మాజీ వార్డు సభ్యులు ఎండి ఉస్మాన్, గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్, కిషన్, బాలరాజు, రాజశేఖర్, పాండు, బాబు, శ్రీశైలం, జహంగీర్ కరుణాకర్, యాకూబ్, ఎల్లయ్య, శంకరయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు పభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం ముందు ఐదు రోజులుగా నిరసనలు చేస్తున్న ఉద్యోగుల శిబిరాన్ని ఆయన సందర్శించి, వారి సమస్యలు విని మాట్లాడారు. జిల్లా మండల స్కూల్ కాంప్లెక్స్ పాఠశాల స్థాయిలలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి జీవిత బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా రూ.10 లక్షలు ఇవ్వాలని, ఉద్యోగులు పదవి విరమణ చేస్తున్న సందర్భంలో బెనిఫిట్స్ కింద రూ.25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శిబిరం దగ్గర ఉద్యోగస్తుల ముందే సీపీఐ శాసనసభ పక్ష నాయకులు కూనంనేని సాంబశివ రావుతో ఫోన్‌లో మాట్లాడి ఉద్యోగులు చేస్తున్న ఉద్యమం గురించి తెలియజేసి వారిని కలుసుకునేందుకు ఈనెల 14 వ తేదీన సమయం ఇప్పించారు. వారిని కలిసి అన్ని విషయాలు చర్చించిన తర్వాత అసెంబ్లీలో ప్రస్తావించేందుకు



కృషి చేస్తామని ఉద్యోగుల సమస్యలు న్యాయమైనవన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, జిల్లా సమితి సభ్యులు చిగురులలింగం, ఉద్యోగస్తులు రచ్చ భారతి, ముదిగొండ జమ్ములు, స్వామి పాల్గొన్నారు.

ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో యువజన క్రీడలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 14,15న నెహ్రూయువ కేంద్ర నల్లగొండ సౌజన్యంతో ఫ్రెండ్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో యువజన క్రీడలు, జిల్లా ప్రజా పరిషత్ ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో నిర్వహించనున్నట్లు, ఫ్రెండ్స్‌క్లబ్ అధ్యక్షులు పూలనాగయ్య మండల కేంద్రంలో బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రీడలు వాలీబాల్, కబాడీ 100, రన్నింగ్, లాంగ్‌జంప్, షార్ట్‌కట్, డిస్కస్, క్రీడలు ఉంటా యన్నారు. క్రీడాకారులు 14 తేదీ ఉదయం 10 గంటలకు జెడ్పీహెచ్ఎస్ ఆలేరు గ్రౌండ్‌లో రిపోర్టు చేయాలన్నారు.



అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ-రామన్నపేట

అంగన్వాడీలను ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలన్నింటిని పరిష్కరించాలని అంగన్వాడీ టీచర్స్ యూనియన్ (సీఐటీయు) మండల అధ్యక్షురాలు గురకు లలిత, సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగే సోములు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లడానికి అనుమతులు ఇవ్వాలని కోరుతూ ఐసీడీఎస్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న నిర్వహించే చలో హైద్రాబాద్ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో సీఐటీయు జిల్లా కమిటి సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, అంగన్వాడీ యూనియన్ మండల నాయకురాలు సువర్ణ, నకిరేకంటి రాము తదితరులు ఉన్నారు.

పుట్టపాకలో టీడీపీ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని పుట్టపాక గ్రామంలో బుధవారం టీడీపీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆ పార్టీ మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య మాట్లాడారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు, పార్లమెంట్ కమిటీ సభ్యులు శ్రీపతి రాంరెడ్డి, కృష్ణ తేజ, మున్సిపల్ అధ్యక్షులు జంగయ్య, భగవంతు,అంజయ్య పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

చౌటుప్పల్ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా 21 వ బుధవారం కార్యక్రమం నిర్వహించిన ఊసర్తి మోహన్ కృష్ణ-లక్ష్మి దంపతులు కూతుర్లు భవిష్య,నేహాస్వి, క్రీషిక,తల్లి తండ్రులు, సాంబయ్య వెంకాయమ్మ అన్నప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తొర్పునూరి నర్సింహాగౌడ్, సన్నిధానం గురుస్వాములు చెరుకు అశోక్‌గౌడ్,చాగోని మహేష్‌గౌడ్, ఐతగోని శ్రీనుగౌడ్, సౌవ్వాజు మల్లేష్‌చారి, కళ్లెం నాగరాజుగౌడ్, బత్తుల మల్లేష్‌గౌడ్,పోల్దాస్ రాజు, మారగోని గణేష్‌గౌడ్, చెరుకు రాముగౌడ్, పాశం భరత్, పబ్బు శ్రీకాంత్‌గౌడ్, మలిగె రవి,తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, మేకల అనిల్,దేశగోని రాజు, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్, జగన్,చెరకు రాకేష్‌గౌడ్,మలిగె సాయి, మార్గం శేఖర్, మోహన్‌కృష్ణ,మాదగోని స్వామి, హర్షగౌడ్,అప్పిడి శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



మాంటిస్సోరిస్కూల్‌లో ఘనంగా గీతా జయంతి

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో బుధవారం గీతా జయంతి కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ దశరథ కౌసల్య దంపతుల ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు ఇప్పకాయల లలితాదేవి, ఉపాధ్యాయ బృందమీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మొదటగా భగవద్గీత ముందు జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు. బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల రమేష్, హెచ్‌ఎం లలితాదేవి, సిద్ధులు, నగేష్, విజయలక్ష్మి, బిబిన్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు. అతిథి ఉప్పల రమేష్‌కు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన శ్యామల అంజయ్య కేన్సర బారిన పడి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మెన్ ఇంజ నరేష్ అంత్యక్రియల నిమిత్తం బుధవారం రూ.5,000 అంజయ్య భార్య శ్యామల లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళ్లెంపాండు, ఇంజ శ్రీరాములు, చేర్యాల నాగయ్య, చేర్యాల లక్ష్మయ్య, చేర్యాల బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కాకళ్ల శ్రీకాంత్, ఇంజ కర్ణకర్, ఇంజ లక్మీ, ఇంజ కిష్టమ్మ, కాల్వపల్లి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణగిరిలో ప్రత్యేకపూజలు చేసిన మాజీ ఎంపీ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి

మాజీ ఎంపీ వి.హనుమంతరావు కుటుంబ సభ్యులతో భువనగిరి పట్టణంలోని ప్రసిద్ధి చెందిన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న హనుమంతరావు ను దేవాలయ చైర్మన్ రామారావు కాంగ్రెస్ పార్టీ డెలిగెట్ తంగళ్ళపల్లి రవికుమార్ గార్లు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ ప్రధాన అర్చకులు ప్రత్యేక వేద మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికి స్వామివారి గర్భగుడి వరకు ప్రత్యేక దర్శనానికి తోడుగా వెళ్లారు. ప్రధాన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాద్యాలు అందజేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి స్వర్ణగిరి దేవాలయం భక్తుల కోసం హైదరాబాద్ సమీపంలో భువనగిరి పట్టణంలో నిర్మించిన ఆలయ నిర్వాహకులను అభినందించారు. ప్రత్యేక రాష్ట్రంలో తెలంగాణ తిరుపతిగా పేరు ప్రత్యేకతలు తెచ్చుకున్న శ్రీ స్వర్ణగిరి శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం త్వరలోనే భారతదేశంలో రెండో తిరుపతిగా నమోదు అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ ప్రణాళిక బోర్డు సభ్యులు,టీపీసీసీ డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్,ఆదర్శ రైతుల మండల అధ్యక్షులు మొలుగు లక్ష్మయ్య, మైనార్టీ సెల్ నాయకులు మహ్మద్ రఫీఉద్దీన్ గోరి, గోదా చిన్న శ్రీనివాస్, గుమ్మడెల్లి రమేష్, మహమ్మద్ జలీల్, జలీల్ పాల్గొన్నారు.



కావాలనే సభను వాయిదా వేస్తున్నారు

- ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి



పది రోజులుగా పార్లమెంటు సమావేశాలు నడవకుండా ఇండియా కూటమి ఎంపీలు అడ్డుకుంటున్నారని మా మీద దుష్ప్రచారం చేస్తున్నారని భువనగిరి ఎంపీ చామలకిరణ్‌కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆదాని అంశం, సంబల్,మణిపూర్ అంశాల గురించి సభలో చర్చించాలని ఇండియా తరఫున కోరుతున్నామని తెలిపారు. సభలో పలు అంశాలు చర్చించకుండా కావాలనే బీజేపీ సభలను వాయిదా వేస్తున్నారని తెలిపారు. ఉభయ సభలలో ఇదే పరిస్థితి నెలకొన్నదన్నారు. సభలలో అన్ని రాజకీయ పార్టీలకు అవకాశం కల్పించాలన్నారు. ప్రతిపక్ష ఎంపీలకు అవకాశం ఇవ్వడం లేదన్నారు.

నూతనవధూవరులను ఆశీర్వదించిన వేముల పుష్పక్క

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని ఇంద్రపాలా నగరం గ్రామానికి చెందిన కుంటికూర శంకరయ్య కుమార్తె వివాహానికి బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్పక్క హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ, మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహ, నాయకులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

నవతెలంగాణ-రామన్నపేట

సినీ నటులు మంచు మోహన్ బాబు జర్నలిస్టులపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బూరుగు వెంకటేష్, శివరాత్రి రమేష్, టీయూడబ్ల్యూజే మండల అధ్యక్షులు ఎండీ. గౌస్ డిమాండ్ చేశారు. బుధ వారం మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. సహనం కోల్పోయిన మోహన్‌బాబు జర్నలిస్టులపై దాడి చేయడానికి మానవ హక్కుల ఉల్లంఘనగా, మీడియా స్వేచ్ఛపై దాడిగా భావిస్తున్నామని తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని వీటిని ప్రభుత్వం తీవ్రంగా తీసుకొని మీడియాపై దాడులు చేసే వారిపై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే మండల ప్రధాన కార్యదర్శి జినుకల శ్రీనివాస్, క్లబ్ ఉపాధ్యక్షులు కుకుడాల మహేందర్‌రెడ్డి, కోశాధికారి ఎండి తక్కీయొద్దీన్, కొండ మల్లేష్ పాల్గొన్నారు.



పేదలకు స్థలాలివ్వాలని కోరుతూ పాదయాత్ర

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు నియోజకవర్గంలో పేదలను గుర్తించి స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఆలేరు పట్టణం నుండి బుధవారం సీపీఐ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలోని ప్రభుత్వవిప్ ఐలయ్య నివాసం వద్దకు పాదయాత్రగా తరలి వెళ్లారు. వెంటనే ఇండ్లస్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతూ ఎమ్మెల్యే ఐలయ్య ఇంటి ముందు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చెక్క వెంకటేశు, చౌడబోయిన కనకయ్య, తెడ్డు ఆంజనేయులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన జ్యుడీషియల్ ఏకసభ్య విచారణ కమిషన్ చైర్మెన్ డాక్టర్ షమీమ్ అక్తర్‌ను యాదాద్రిభువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలిశారు. ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో అమలు చేయాలని ఎస్సీ లోని 59 ఉపకులాలకు రాజ్యాంగ ఫలాలు, ప్రాథమిక హక్కులు జనాభా నిష్పత్తి ప్రకారంగా అన్ని కులాలకు సామాజిక న్యాయం జరగాలని,అనుగుణంగా ఎస్సీ వర్గీకరణ వెంటనే తెలంగాణలో వేగవంతం చేయాలని బోయ లింగస్వామి మాదిగ ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్‌కు వినతి పత్రం అందజేశారు



విద్యార్థులు లక్ష్యాలపై దృష్టి సారించాలి



నవతెలంగాణ-త్రిపురారం

విద్యార్థులు లక్ష్యాలపై దృష్టిసారించి వాటిని సాధించుకోవాలని షీటీం ఏఎస్ఐలు నందిపాటి ప్రభాకర్, షరీఫ్ కోరారు. బుధవారం మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాలలో మిర్యాలగూడ షీటీం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి లక్ష్యం వుంటుందని అది నెరవేరాలంటే కష్టపడి, ఇష్టపడి చదవడం ద్వారా అనుకున్న గమ్యాన్ని చేరవచ్చుని సూచించారు. చట్టాలు చాలా కఠిన తరంగా వున్నాయని విద్యార్థులు బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఆట పట్టించిన, బనాయించిన శిక్షలు అనుభవించాల్సి వస్తుందని చెప్పారు. విద్యార్థినులకు ఏ ఆపద వచ్చినా డయల్ 100కు పోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు పులిపాటి సత్యనారాయణ,లక్ష్మి,మాలోథ్ దశరథ్ నాయక్, ఝాన్సి, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

నవతెలంగాణ-బొమ్మలరామారం



బొమ్మలరామారం మండలం పిల్లిగుండ్లతండా అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం తహసీల్దార్ శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ సెంటర్‌లో స్టాక్ వివరాలు, రికార్డులు కేంద్రానికి వచ్చే చిన్నారుల, బాలింతల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల హాజరుశాతం పెంచాలని, వారికి నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అన్నరున్నిసాభేగం, అంగన్వాడీ టీచర్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం హేయం

● నల్లగొండలో జర్నలిస్టుల రాస్తారోకో

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



హైదరాబాదులో విధుల్లో ఉన్న జర్నలిస్టులపై మంగళవారం సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్య అని నల్లగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. జర్నలిస్టులపై అమానుషంగా దాడి చేయడాన్ని నల్గొండ ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండించింది. బుధవారం నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం క్లాక్ టవర్ సెంటర్లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కవరేజ్ చేస్తున్న జర్నలిస్టులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. మోహన్ బాబు వెంటనే జర్నలిస్టులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకసారి పబ్లిక్ డొమైన్ లోకి వచ్చాక జరుగుతున్న పరిణామాలను ప్రజలకు అందించడం జర్నలిస్టుల బాధ్యతని వారు తెలిపారు. ఇక్కడ మోహన్ బాబు, అతని బౌన్సర్లు చేసిన దాడిలో పలువురు జర్నలిస్టులో తీవ్రంగా గాయపడ్డారని వారు గుర్తు చేశారు. మోహన్ బాబుపై కేసు నమోదు చేసి అరెస్టు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ బాధ్యులు మాధురి యాదగిరి, జూలకంటి అశోక్ రెడ్డి, నేతి ఉపేందర్, పిట్టల రామకృష్ణ, దొమ్మాటి విజయ భాస్కర్, మట్టయ్య, రవీందర్ రెడ్డి, లింగయ్య కట్టా సుధాకర్, కంది శ్రీను, భాస్కర్, అశోక్ కుమార్, వెంకన్న, భవాని ప్రసాద్, గోలి విజయ్, స్రవంతి, మల్లేష్, శ్రీధర్, కుశలవ చారీ, ముప్పా రేవన్ రెడ్డి, బోయపల్లి రమేష్, కంచర్ల అంజయ్య, హేమంత్ రెడ్డి, చేపూరి రవి, లక్ష్మణ్, దశరథ్, రవి, రాంప్రసాద్, ఎల్ సత్యం, సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ సభ ప్రాంగణం పరిశీలన

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



డిసెంబర్ 15న చౌటుప్పల్ పట్టణం బస్టాండ్ ఆవరణలో జరిగే సీపీఐ(ఎం) జన జాతర బహిరంగసభ ప్రాంగణాన్ని బుధవారం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికై ఈనెల16,17వ తేదీలలో సీపీఐ(ఎం) 3వ జిల్లా మహాసభల గొప్ప ప్రాధాన్యతను సంచరి ంచుకు ందన్నారు. ఈ జిల్లా మహాసభలలో ప్రజా పోరాటాలపై చర్చ జరిగి భవిష్యత్తు పోరాటాలకు ఈ జిల్లా మహాసభలు ఉపయోగపడతాయన్నారు.సాగు, తాగునీరు, విద్యా, వైద్యంపై ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని జిల్లా మహాసభలను తీర్మానాలు తీసుకొని ప్రభుత్వంపై ప్రజాపోరాటలకు పిలుపు నిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ అవ్వారు గోవర్ధన్,ఇరపాక ముత్యాలు,గంటెపాక శివ, ఆదిమూలం నందీశ్వర్,కొండే శ్రీశైలం,తిగుళ్ళ శ్రీను,బోయ యాదయ్య పాల్గొన్నారు.

వీబీకేలపై ఆరోపణలను నిగ్గు తేల్చాలి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి

నవతెలంగాణ-మద్దిరాల



మండలంలోని కొన్ని గ్రామాల్లో సంఘబంధం, స్త్రీనిధి రుణాల విషయంలో, ఐకెపి కేంద్రాల్లో రైతుల నుండి కొనుగోలు చేసిన విషయంలో నిర్వహణ బాధ్యతలు చూస్తున్న కొంతమంది విబికేల మీద వస్తున్న ఆరోపణలపై ప్రభుత్వ అధికారులు నిగ్గు తేల్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలి కాలంలో మండలంలోని గోరంట్ల, పోలుమల్ల, ముకుందాపురం గ్రామాలలోని విబికెలపై అక్రమాలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు చేస్తూ సమభావన సంఘాల మహిళలు కలెక్టర్ కార్యాలయం ముందు, మండల సమైక్య కార్యాలయాల ముందు ధర్నాలు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. సమ భావన సంఘాల మహిళలు ప్రతి నెల తీసుకున్న స్త్రీ నిధి పొదుపు రుణాల బకాయిలు చెల్లిస్తుండగా కొంతమంది వీబీకేలు తమ సొంత ప్రయోజనాలకు వాడుకుంటూ అప్పులు చెల్లించకుండా రుణాలు చెల్లించిన మహిళలపై అప్పుల భారం మోపుతున్నారని అన్నారు. వీటి పైన మండల సమైక్య అధికారులు మరియు జిల్లా అధికారుల పర్యవేక్షణ కొరవడిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం ఏర్పాటుచేసిన ఐకెపి కేంద్రాల నిర్వహణ బాధ్యతలను అప్పగించిన వీబీకేలు మిల్లర్లతో కుమ్మక్కై రైతాంగానికి నష్టం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తేమ పేరుతో రైతాంగానికి సరైన ధర రాకపోను కాంటాలేసిన ధాన్యం మిల్లర్ల దగ్గర దిగుమతి అయ్యే సందర్భంలో కొర్రీలు పెడుతూ కోత విధిస్తున్నారని వారికి వీబీకేలు సహాయపడే విధంగా వ్యవహరిస్తున్నారని ఇటీవల ముకుందాపురంలో ప్రజలు దీక్ష చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వీబీకేల పై ఆరోపణలు వస్తున్న సందర్భంలో పై అధికారులు సరిగా స్పందించకపోవడంతో వారిపైనే అనుమానం వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డిఆర్డిఎ పిడి స్పందించి ఆరోపణలు వస్తున్న విబికెల పై విచారణ జరిపి వాస్తవాలను నిగ్గు తేల్చి ప్రజలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కందాల శంకర్ రెడ్డి ,మండల కార్యదర్శి పోలోజు సైదులు, మండల నాయకులు పాతూరు మల్లారెడ్డి, చిదిరాల నారాయణ పాల్గొన్నారు.

గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా ఏర్పాటులు చేయాలి

● కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



టీజీపీఎస్సీ గ్రూప్ -2 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ ఈ శిక్షణలో పాల్గొన్నారు. టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్,స్ట్రాంగ్ రూమ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ జాయింట్ కస్టోడియన్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, జాయింట్ రూట్ ఆఫీసర్స్‌తో నిర్వహించిన ట్రైనింగ్‌కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించామన్నారు. బయోమెట్రిక్ విధానంపై అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలాజీ శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. 100 శాతం బయోమెట్రిక్ అటెండెన్స్‌ను తప్పని సరిగా తీసుకోవాలని ఆదేశించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 14 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని , 6,078 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షకు హాజరవుతారన్నారు.ఇందులో చీఫ్ సూపరింటెండెంట్ అసోసియేట్ చీఫ్ సూపరింటెండెంట్ (16), బయోమెట్రిక్ అధికారులు (44) , అబ్జర్వర్లు (16), జయింట్ రూట్ అధికారులు (3),ఫ్లయింగ్ స్క్వాడ్స్ (5) మంది, డిపార్మెంట్ అధికారులు(14), ఐడెంటిఫికేషన్ అధికారులు (65) ఇన్విజిలేటర్ అధికారులు (254)మంది అధికారులను నియమించామన్నారు. గ్రూప్-2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్-1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష, 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ -3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 4 పరీక్ష జరగనుందని తెలిపారు.వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు.పరీక్ష హాలులో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు.ఓఎంఆర్ షీట్‌లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయానికి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని,ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. ఇన్విజిలేటర్‌లతో సమావేశాలను ఏర్పాటు చేయాలని, సెంటర్ లలో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని, అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్ లలో మాత్రమే ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్ళాలన్నారు., పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలన్నారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫొటోను అతికించాలన్నారు. డౌన్‌లోడ్ చేసిన హాల్ టికెట్‌పై ఫొటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపాల్ అటెస్ట్‌తో మూడు పాస్ పోర్టు ఫొటోలతో పాటు వెబ్‌సైట్‌లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్‌కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ట్రాఫిక్ ఏసీపీ ప్రభాకర్ రెడ్డి, యాదగిరిగుట్ట ఏసీపీ సైదులు జాయింట్ కస్టోడియన్, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు పాల్గొన్నారు.

పత్తిలో అధిక సాంద్రత పద్ధతి సాగుపై శిక్షణాకార్యక్రమం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల పరిధిలోని సింగారెడ్డిపాలెం గ్రామంలో గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కెవికె వారి ఆధ్వర్యంలో పత్తిలో అధిక సాంద్రత పద్ధతి సాగుపై శిక్షణ కార్యక్రమం సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ్ మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతి పత్తిసాగు అవలంబించడం ద్వారా జాతీయ ప్రతి పరిశోధనా స్థానం నాగపూర్ వారు ఎంపిక చేసిన సూర్యాపేట జిల్లా రైతుల ఖాతాలోకి నేరుగా విత్తనాలకు అయ్యే ఖర్చు, మొక్క శాకీయ పెరుగుదలను నివారించడానికి వాడే మెపిక్వాటుక్లోరైడ్ (చమత్కార్) మందు ఖర్చు, సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అయ్యే ఖర్చు సుమారుగా ఒక ఎకరానికి రూ.5 వేల వరకు రైతు ఖాతాలోకి నేరుగా వేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే అధిక సాంద్రత పద్ధతిలో చీడపీడల యాజమాన్యం గురించి చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలు అయిన లింగాకర్షణ బుట్టలు, జిగురు అట్టలు, సోలార్ దీపపు ఎర, వాటిని వాడుకునే విధానాల గురించి రైతులకు తెలిపారు. అలాగే ప్రత్తి తీత అనంతరం ప్రత్తి కట్టెలను కాల్చకుండ కాటన్ ష్రెడ్డర్ ను ఉపయోగించి పత్తి కట్టెలను ముక్కలుగా చేసుకొని అదే నేలలో కలియ దున్నితే నేల యొక్క సారం పెరగడమే కాకుండా గులాబి రంగు పురుగు ఉనికిని కూడా నివారించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

ఆరెగూడెంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మోటకొండూర్



మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో వివిధ కాలనీలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం వెంటనేపరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొలగాని జయరాములు, మండల కార్యదర్శి కొల్లూరు అంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమంతో పాటు కాలనీలో సమస్యలపై సర్వే నిర్వహించి వివిధ కాలనీలో సమస్యలను గుర్తించడం జరిగిందని ప్రధాన సమస్య అండర్ డ్రయినేజీని వెంటనే నిర్మించాలని కొన్ని వీధులలో సీసీ రోడ్లు పోసినప్పటికీ అండర్‌డ్రయినేజీ లేకపోవడం వలన వర్షం పడ్డప్పుడు రోడ్లమీద నీళ్ల నిలవడంతో కాలనీవాసులు ఇబ్బం దులు పడుతు న్నారని అదేవిధంగా ఇంకుడు గుంతలు పూర్తిగా నిండడంతో వాటర్ రోడ్ల మీద ప్రవహించే పరిస్థితి నెలకొం దన్నారు. మురుగు దుర్వాసనతో దో మలు సంచ రించడంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులువచ్చే అవకాశం ఉందని కాలనీవాసులు , పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. హైమాక్స్ లైట్ ఏరియా నుండి స్థానిక ఎల్లమ్మ టెంపుల్ వరకు సీసీరోడ్డు పునర్ని ర్మించాలన్నారు. గ్రామంలో పూర్తికాని వీధులలో సీసీరోడ్లు పూర్తిగా నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు వడ్డెబోయిన మహేందర్, గ్రామశాఖ కార్యదర్శి కొల్లూరిరమేష్, కొల్లూరు నాగరాజు,వరప్రసాద్, కాలనీవాసులు గాదగాని నర్సింహులు, బరిగెల భాను, పుల్లె కృష్ణ,పుల్లె రాములు, సిద్దులు, మల్లమ్మ పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో ప్రయివేట్ వ్యక్తి హవా

నవతెలంగాణ-బీబీనగర్



బీబీనగర్ తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గదిలో ఓ ప్రయివేట్ వ్యక్తితాను కొనుగోలు చేసిన భూముల వివరాలను ధరణిలో సవరించుకుంటూ తన హవాను చాటుకుంటున్నాడు. ఇతను హైదరాబాద్ వాస్తవ్యుడు. ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి దొంతిరెడ్డి రాజ్‌కిరణ్‌రెడ్డి (టిల్లు). ఇతను మండలంలో వివిధ గ్రామాల్లో కొనుగోలు చేసిన భూముల వివరాలను ధరణి వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తుండడంతో,ఇది బుధవారం 'నవతెలంగాణ' కంట పడడంతో క్లిక్ మనిపించిన దృశ్యం. అస మయంలో కార్యాలయంలోతన చాంబర్‌లోనే ఉన్న తహసీల్దార్ శ్రీధర్‌ను దీనిపై అడగగా అతను మా కార్యాలయానికి రెగ్యులర్‌గా వస్తూ ఉంటాడని, తనకు సంబంధించిన భూముల వివరాలు లాప్‌టాప్‌లో పొందుపరుచు కుంటాడని కితాబిచ్చారు. కానీ చిత్రంలో మాత్రం కార్యాలయం సంబంధించిన కంప్యూటర్ కనిపిస్తుండడం గమనార్హం.

కుష్టు వ్యాధి నివారణకు అందరూ సహకరించాలి

● మండల వైద్యాధికారి స్రవంతి

నవతెలంగాణ-పెన్‌పహాడ్



కుష్టు వ్యాధి నివారణకు అందరూ సహకరించాలని మండల వైద్యాధికారి స్రవంతి అన్నారు. మండల పరిధిలోని ఎన్ అన్నారం ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న కుష్టు వ్యాధి ఇంటింటి సర్వేను బుధవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి ప్రాణాంతకమైనది కాకపోయిన నిర్లక్ష్యం చేస్తే శాశ్వత వైకల్యానికి గురవుతారని, సకాలంలో గుర్తిస్తే మందులతో సులువుగా తగ్గించుకోవచ్చని అన్నారు. వ్యాధి లక్షణాలను గుర్తించి వారికి మందులు అందించడానికి సర్వే కొనసాగుతుందని, సర్వే బృందాలు ఇంటింటికి వెళ్లి లక్షణాలను గుర్తిస్తున్నారని అన్నారు. చికిత్సతోపాటు మందులు కూడా అందిస్తున్నామని, చర్మంపై తెల్లని, ఎర్రని రాగి వర్ణంలో స్పర్శ లేకుండా మొద్దుబారిన మచ్చలు ఉన్నా, ముఖంపై నూనె పోసినట్లు, చెవులపై బొడిపెలు కలిగి ఉండడం, ముక్కు నొక్కబడి ఉండడం, నరాల్లో నొప్పి తిమ్మిర్లు వంటివి ఉంటే వైద్య బృందాలను సంప్రదించాలని అన్నారు. అనంతరం ఆరోగ్య ఉపకేంద్రంలో జరుగుతున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి చిన్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనాజీపురం ఉపకేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి కుష్టు వ్యాధి సర్వే రికార్డులను పర్శిలించారు. ఎప్పటికప్పుడు సర్వే వివరాలు రికార్డులలో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ చంద్రశేఖర్, కమ్యూనిటీ హెల్త్ ప్రొవైడర్ లు పూజ, అనుష పాల్గొన్నారు.

ఐదంచెల సుభాష్ పాలేకర్ సేంద్రీయ వ్యవసాయంపై ఉచిత శిక్షణ

నవతెలంగాణ-క్లాక్‌టవర్



ఈనెల 15 నుండి 24వ తేదీ వరకు హైదరాబాద్ శ్రీరామ చంద్రమిషన్ శాంతివనం, గ్రామం కన్హా, శంషాబాద్ మండలం, రంగారెడ్డి జిల్లా వద్ద ఐదంచెల సుభాష్ పాలేకర్ సేంద్రీయ వ్యవసాయంపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు గోవిశ్వకల్యాణ సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి టి సైదులు తెలిపారు. బుధవారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. హైదరాబాద్ వాస్తవులు పాలేకర్, విజయరామారావు సమక్షంలో సుమారు 10వేల మందికి వసతి, భోజనంతో సేంద్రీయ వ్యవసాయంపై పదిరోజుల పాటు శిక్షణ ఉంటుందన్నారు. శిక్షణ పొందా లనుకునే వారు రూ.1000 చెల్లించాల్సి ఉం టుందన్నారు. ఈ వ్యవసా యంలో ఏడాదికి ఎకరానికి రూ.4 లక్షల నుండి రూ.5లక్షల వరకు ఆదా యం ఉంటుం దన్నారు. పండించిన పంటను మార్కెట్ రేట్ కంటె క్వింటాకు రూ.500 అదనంగా చెల్లించి కొంటారన్నారు. సేంద్రీయ వ్యవసాయం చేయడానికి, ఆవులను రూ.15వేల డిపాజిట్ అమౌంట్ తీసుకుని ఆవును ఇస్తామన్నారు. శిక్షణకు వచ్చే రైతులు రవాణా ఖర్చులు వారే భరించాల్సి ఉంటుందన్నారు.ఈ సమావేశంలో బోయపల్లి ప్రభాకర్‌రెడ్డి, దీక్షితులు స్వామి, జనరల్ సెక్రెటరీ తండు సైదులు, సలహాదారులు ప్రతాప్‌మహరాజ్ పాల్గొన్నారు.

గణిత శాస్త్రం టాలెంట్ టెస్టులో టాపర్‌గా హరీష్

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన గణిత శాస్త్రం టాలెంట్ టెస్ట్ ఇంగ్లీష్ మీడియం విభాగంలో మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి హరీష్ మెదటి స్థానంలో నిలిచి టాపర్‌గా నిలచి, రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌కి ఎంపికయ్యారు. అదేవిధంగా తెలుగు మీడియం విభాగంలో విద్యార్థి తులసి జిల్లా స్థాయిలో సెకండ్ ప్రైజ్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా వారు జిల్లా విద్యాధికారి అశోక్ చేతుల మీదుగా రూ.1000, 500 నగదు, షీల్డ్, ప్రశంసా పత్రం అందుకున్నారు. జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించిన హర్షిత్ మరియు తులసిలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ రవి, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు మనోహర్, భిక్షం, రఫియా ఉపాధ్యాయులు గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

సీఎం కప్పు క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు(ఎస్)

సీఎం కప్పు మండల స్థాయి క్రీడలను బుధవారం మండల కేంద్రంలో అధికారులు ప్రారంభించారు. గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడాకారులను గుర్తించేందుకు ఈ క్రీడలు దోహదపడతాయని అధికారులు తెలిపారు. ఈ క్రీడల్లో మండల పాత పాఠశాల విద్యార్థులతో పాటు యువజన సంఘాలు యువకులు పాల్గొన్నారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, ఎంపీడీవో హసీం, ఏపీవో ఈశ్వర్, ఎంపీఓ రాజేష్, ఎంఈఓ ధారా సింగ్ గురుకుల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, మధు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చింతలపాలెం

నిరుపేద కుటుంబానికి సీపీఐ(ఎం), బీఆర్ఎస్‌ల తరపున ఆర్థిక సాయం చేయడం జరిగిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందుల సుందర మౌలేస్వర రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రానికి చెందిన చింతలచెరువు వీరబాబు ఈనెల 7న అనారోగ్య కారణాలతో చనిపోవడం జరిగిందని, అతని కుటుంబానికి సీపీఐ(ఎం), బీఆర్ఎస్ పార్టీల తరపున తన కుటుంబానికి రూ.22 వేల నగదు, ఒక క్వింటా బియ్యం ఆర్థిక సహాయం చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఎమ్ వెంకట రెడ్డి, గ్రామ కార్యదర్శి కే. రామకోటిరెడ్డి, మండల నాయకులు మౌలాలి, ఎ. శ్రీనివాస్, సిపిఎం గ్రామ కార్యదర్శి జే. పుల్లయ్య, జే. వెంకన్న, డి బ్రహ్మం, సైదులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను 'ప్రోత్సహించేందుకుగాను ప్రభుత్వం సీఎం కప్ పోటీలు నిర్వహిస్తుందని ఎంపీడీవో రమేష్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈనెల 12న మిర్యాలగూడ మండలంలోని క్రీడాకారులకు, 13న మిర్యాలగూడ పట్టణంలోని క్రీడాకారులకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఎం కప్ క్రీడల్లో భాగంగానిర్వహించే ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు రిజిస్ట్రేషన్ చేయించుకోని క్రీడల్లో పాల్గొనాలన్నారు.

నరసమ్మకు నివాళు లర్పించిన దైద రవీందర్



నవతెలంగాణ-చిట్యాల

మున్సిపాలిటీలోని ఎంఎంరెడ్డి ఫంక్షన్ హాల్‌లో యూత్ కాంగ్రెస్ నాయకులు జిట్ట స్వామి,జిట్ట బిక్షం , జిట్ట దుర్గేష్‌ల మాతృమూర్తి జిట్ట నరసమ్మ ప్రథమ వర్ధంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ నివాళులర్పించారు. అనంతరం మున్సిపాలిటీ కార్మికులకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణయ్య, జంపాల వెంకన్న, గణేష్, జావిద్, బాస నరసింహ, మల్లేష్, విష్ణు, ఆనంద్, సైదులు, పశుపతి పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి: ఏఓ



నవతెలంగాణ-మఠంపల్లి

నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారి శ్రీనివాస్ వ్యాపారులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని రైతుకు వేదికలో వ్యాపారులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మట్లాడుతూవేసంగిలో నాణ్యమైన విత్తనాలతో పాటు ఎరు వులు సైతం అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈఓ తిరుపయ్య పాల్గొన్నారు.

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-కొండములపల్లి

కస్తూరి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మండల ఇన్‌చార్జి ఎంఈఓ ఆర్ నాగేశ్వరరావు నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మెన్‌కస్తూరి శ్రీచరణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిక్షనరీలు, నోట్ బుక్స్, కంబాక్స్, స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మల్లేష్, నవీన్ రెడ్డి, నరేందర్, జహంగీర్, కొండమల్లేపల్లి మండల ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము, జితేందర్ యాదవ్, శ్రీనివాస్, టీచర్ మల్లేష్, లింగయ్య, సరళ, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

సీఎం కప్‌లో విద్యార్థులు ప్రతిభను చూపించాలి

నవతెలంగాణ-మునుగోడు

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు నిర్వహించిన సీఎం కప్ క్రీడలలో విద్యార్థులు తమ ప్రతిభను చూపించాలి వెదిరె ఫౌండేషన్ చైర్మెన్ వెదిరె మెగారెడ్డి, వెదిరె శ్రీనివాసరెడ్డి, దేవాలయ కమిటీ చైర్మెన్ వెదిరె విజేందర్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులకు వెదిరె పూలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం, నీటి వసతిని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో ఉత్తమ ప్రతిభను చూపించినప్పుడు పాఠశాలకు, తల్లిదండ్రులకు, పుట్టిన ఊరుకు మంచి గుర్తింపు వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

గణితశాస్త్రం టెస్టులో విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-త్రిపురారం



డాక్టర్ రామానుజన్ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల స్థాయి గణితశాస్త్రంలో టాలెంట్ టెస్టులో మండలంలోని చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాల విద్యారులు ఆంగ్ల మీడియం విభాగంలో ద్వీజ, బాలాజీ, పెద్దదేవులపల్లి విద్యార్థి జ్యోతి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక'య్యారు. తెలుగు మీడియం విభాగంలో త్రిపురారం ఉన్నత పాఠశాల విద్యార్థులు కే.కోటేశ్, టీ.శ్రావణి,కే కుమారిలు ఎంపి కయ్యారు. ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను ఎంఈఓ రవి నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సైదిరెడ్డి, రవి కుమార్, నరసింహ స్వామి, వెంకటేశ్వర్లు, వీరారెడ్డి, సైదులు, తెలంగాణ మ్యాథ్స్ ఫోరం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన

రామన్నపేట: రామన్నపేట మండలం నీర్నెముల గ్రామ కాంగ్రెస్ నాయకులు నోముల లింగస్వామి కుమార్తె వివాహ మహోత్సవానికి బుధవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య హాజరై నూతన ధూవరులను ఆశీర్వదించారు.పెండ్లి ఖర్చుల నిమిత్తం రూ.50వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణఅధ్యక్షులు జమీరోద్దీన్, మారయ్య, నర్సింహ, రాజు, పర్వతాలు, గురుకుశివ, జానీ, చిరంజీవి, నరసింహ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి

చిట్యాల: ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో హైకోర్టు మాజీ న్యాయమూర్తి, జస్టిస్ షమీమ్ అక్తర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర షెడ్యూల్ కులాల ఏక సభ్య కమిషన్ షెడ్యూల్ కులాలలో ఉన్న ఉప వర్గీకరణపై అధ్యయనం కోసం ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలో బహిరంగ విచారణకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసి కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్,ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు ముదిగొండ వెంకటేశ్వర్లు హాజరై వినతి పత్రం అందజేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్ తో కాలయాపన చేయకుండా అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ముదిగొండ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యదర్శి అందుగుల ఆనంద్, నల్గొండ జిల్లా కన్వీనర్ నారపాక అంజి, నకిరేకల్ నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేష్ పాల్గొన్నారు.

బాలామృతం ప్యాకెట్లు అమ్మిన వారిపై కేసు నమోదు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

అంగన్వాడీ కేంద్రంలోని సరుకులను నిబంధనలకు విరుద్ధంగా అమ్మిన వ్యక్తిపై, కొనుగోలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు భువనగిరి టౌన్ ఎస్సై ఎన్ లక్ష్మీనారాయణ బుధవారం తెలిపారు. భువనగిరి పట్టణ పరిధిలోని బహార్‌పేటకు వ్యక్తికి బాలామృతం ప్యాకెట్లను విక్రయించగా, పోలీసులు నమ్మదగిన సమాచారం మేరకు మోత్కూర్ అంగన్వాడి పరిధిలో పంపిణీ చేయాల్సిన 9 బస్తాల బాలామృతం ప్యాకెట్లు, (ఒక బస్తాలు ఎనిమిది ఉంటాయి) మొత్తం 72 ప్యాకెట్లను అంగన్వాడి కేంద్రాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసే కాంట్రాక్టర్ దగ్గర (పనిచేసే వ్యక్తి)బి.ప్రశాంత్ చీమల నరేష్‌కు పశువులకు దాణాగా అమ్మగా అమ్మిన సరుకులను రికవరీ చేసుకొని సీజ్ చేసి, ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల గ్రామ సర్వే ప్రారంభం

నవతెలంగాణ-త్రిపురారం

మండంలోని అన్ని గ్రామాల్లోనూ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రజాపాలన లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల్ని పరిశీలిస్తున్నారు. బుధవారం మాటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేపట్టారు. ప్రభుత్వం అర్హులకు ఇందిరమ్మఇండ్లను ఎంపికచేసే ప్రక్రియలో అధికారులు ప్రతి ఇల్లు తిరుగుతూ సర్వే నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజియా సుల్తానా, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ధానావత్ వెంకట్రాం నాయక్, మాటూరు మాజీ ఎంపీటీసీ వాంకుడోతు మంగ్తా నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు కలకొండ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

జిల్లాలో మోడల్ సీఎస్‌సీ, ఐసీటీ కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



యాదాద్రి జిల్లాలో మోడల్ సీఎస్‌సీ,ఐసీటీకేంద్రాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.బుధవారం జరిగిన జిల్లా బ్యాంకర్ల సమావేశంలో సంబంధిత అధికారులకు ఆదేశాల జారీచేశారు.జిల్లాలో మారుమూల గ్రామాల్లో డిజిటల్ సేవలతో పాటు బ్యాంకింగ్ ఆధార్ సేవలను అనుసంధానిస్తూ 100 నిరుద్యోగులకు ప్రధాన మంత్రి ఉపాధికల్పన పథకం కింద ఉపాధి అవాకాశం కల్పించడంతో పాటు గ్రామీణప్రాంత ప్రజలకు డిజిటల్ సేవలను అందుబాటులోకి తేవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. కలెక్టర్ ప్రాజెక్ట్ బ్రోచర్ ఆవిష్కరించారు.ముఖ్యంగా మహిళలను ప్రోత్సహించిడం కొరకు ఇందిరా మహిళాశక్తి పథకం కింద మహిళలకు ప్రభుత్వ కర్యాయలయాల్లో మోడల్ సీఎస్సీలకు అనుమతులు మంజూరు చేస్తామని తెలిపారు. బ్యాంకర్లకు ఈ ప్రాజెక్ట్ నిమిత్తం దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు మేనేజర్ బేతోజు హరికృష్ణ కుమార్, జిల్లా మేనేజర్ బి.శ్రీధర్ పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్‌లో మడిగెలను రద్దు చేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ మున్సిపాలిటీకి సంబంధించిన కూరగాయల మార్కెట్‌లో కొందరు దళారులు మడిగలను తీసుకొని మూడో వ్యక్తికి షాపులను రూ.30 వేలకు అమ్ముకుంటున్నారని,మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాన్ని గండి కొడుతున్నా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బుధవారం మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం మున్సిపాలిటీ సంబంధించిన మడిగలను ప్రతి రెండేండ్లకోసారి వేలం వేసి షాపులను కేటాయిస్తుంటారు.. కానీ ఇక్కడ పలుకుబడిన దళారులు మున్సిపాలిటీ మడిగెలను వాళ్లే దక్కించుకుంటూ బయటి వ్యక్తులకు ఎక్కువ డబ్బులకు అమ్ముకుంటు న్నారన్నారు.పాత వారికి కాకుండా ప్రతి రెండేండ్లకు కొత్తవాళ్లకు వేలంపాట వేసి షాపులు కేటాయించాలని కోరారు.మున్సిపల్ మడిగెలనురికార్డు ప్రకారం కాకుండా వేరే దళారులు ఉంటున్నారని,షాపులను విచారించి వేలంపాటను రద్దుచేసి కొత్తగా వేలం పాటలు వేసి కొత్త వాళ్లకు ఇవ్వాలని కోరారు. కూరగాయల మార్కెట్‌లో మడిగెలను రైతులకు,నిరుద్యోగ యువతకు వేలం పాటలో అవకాశం కల్పించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బి.భాస్కర్‌గౌడ్,ఎండి చాంద్‌పాషా, శేఖర్ తదితరులు ఉన్నారు.

సినీ హీరో మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడలో...

విధి నిర్వాహణలో ఉన్న జర్నలిస్ట్‌పై దాడి చేయడం సరికాదని, దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మోహన్ బాబుపై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మోహన్ బాబు ఫ్యామిలీలో గొడవల కారణంగా జర్నలిస్టులు మంచు మనోజ్‌తో పాటు మోహన్ బాబు ఇంటికి వెళ్లి గొడవల గురించి వివరణ అడగగా విచక్షణ కోల్పోయిన మోహన్‌బాబు జర్నలిస్ట్ పై దాడికి దిగి అతని చేతిలో ఉన్న మైక్ లాక్కోని దానితో కొట్టడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభమైన మీడియా పట్ల దురుసుగా ప్రవర్తించేవారి పట్ల కటిన చర్యలు తీసుకోవాలన్నారు.

నాగార్జునసాగర్ : తండ్రి కొడుకులు తన్నుకొని కేసులు పెట్టుకుంటే వివరణ అడగడానికి వచ్చిన మీడియా జర్నలిస్టులపై స్వయంగా దాడి చేయడం దుర్మార్గమని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యుజే) ఐ జే యు నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా ఖండించారు. నాగార్జునసాగర్ లో మంగళవారం ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు వెలుగులోకి తీసుకొచ్చి ప్రజలకు తెలియజేసే ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులపై సినీ నటుడు మంచు మోహన్ బాబు దాడి చేయటం హేయమైన చర్య అని పేర్కొన్నారు. మోహన్ బాబు కి గతంలో కేంద్ర ప్రభుత్వం 2007లో ఇచ్చిన పద్మశ్రీ అవార్డును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341కు విరుద్ధం

నవతెలంగాణ-క్లాక్‌టవర్



15 శాతం రిజర్వేషన్లను పూర్తిగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 కి పూర్తిగా విరుద్ధమని, వర్గీకరణను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షులు లకుమాల మధుబాబు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ బుధవారం నల్లగొండ కలెక్టరేట్ కార్యాలయం లకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ చైర్మెన్‌కు మాల మహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్నట్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో షెడ్యూలు కులాలకు కల్పించిన 15 శాతం రిజర్వేషన్లను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందని ఆరోపించారు. ఈ కార్యక్రమం లో లింగస్వా మి, స్వర్ణలత, కిరణ్ కుమార్, ఆకాష్, పాల్గొన్నారు

సమగ్ర శిక్ష ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

- జిల్లా అధ్యక్షుడు రాంపంగు వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



సమగ్ర శిక్ష ఒప్పంద ఉద్యోగులందరినీ వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పాఠశాల విద్యాశాఖ నందు విలీనం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గడ్డం శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు రాంపంగు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం, కేజీబీవీ ఆధ్వర్యంలో బుధవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా ను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షల సౌకర్యం కల్పించాలని కోరారు సమగ్ర శిక్ష ఉద్యోగులకు పదవీ విరమణ చేస్తున్న వారికి, చేసినవారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 25 లక్షలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పార్ట్ టైం ఉద్యోగుల అందరిని ఫుల్ టైం ఉద్యోగులుగా గుర్తించి వారికి 12 నెలల వేతనం అందించాలన్నారు. ప్రస్తుతం సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉన్న ఎంగేజ్ విధానాన్ని తొలగించాలన్నారు. సమగ్ర శిక్షఉద్యోగులు విధుల నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే 20 లక్షల రూపాయల ప్రమాద బీమా ఇవ్వాలని పాటు ఇవ్వడంతో పాటు మరణించ వ్యక్తి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు. గత 20 సంవత్సరాలుగా చాలిచాలని ఉద్యోగ వేతనంతో జీవిస్తున్నామని, జిల్లాలోని 784 మంది నానా కష్టాలు పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి లక్ష్మీనారాయణ, సయ్యద్, రాంబాబు, శ్రీనివాస్, విజయ కుమారి, హరిత, సరస్వతి,సూర్య పెళ్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం కప్ క్రీడలు వెలవెల

నవతెలంగాణ-చింతలపాలెం

మండల కేంద్రంలో నిర్వహించుతున్న సీఎం కప్ క్రీడలు క్రీడాకారులు లేక వెలగలబోయాయి. 18 సంవత్సరాల లోపు బాలబాలికలు వాలీబాల్ పోటీలకు, అథ్లెటిక్స్ విభాగంలో సబ్ జూనియర్ విభాగం పోటీలకు 14 ఏళ్లు, జూనియర్ విభాగం పోటీలకు 14 నుంచి 20 సంవత్సరాల లోపు బాలబాలికలు, యువకులు దరఖాస్తుల చేసుకోవచ్చున్నారు. ఖోఖో, కబడ్డీ పోటీలకు వయోపరిమితి లేదు. అవగాహన కల్పించ కపోవడం ఉపాధ్యా యులు, పీడీలు మారటం వల్ల క్రీడాకారుల మధ్య దూరం పెరిగిందని, ఈ కిష్టపట్టే గ్రామాలలో నేషనల్ క్రీడలకు ఆడిన క్రీడాకారులు చాలా మంది ఉన్నారని, చాలా మంది క్రీడాకారులకు ఇంట్రెస్ట్ ఉన్న సరిగా పట్టించుకోకపోవడం, పల్లెటూర్లలో కనీసం అవగాహన కల్పించే నాధుడు లేకపోవడం దీనికి కారణం అని స్పష్టంగా తెలుస్తుంది. గత సంవత్సరం ఇదే సీఎం క్రీడలకు అద్భుతమైన రెస్పాన్స్ ఉంటే ఈ సంవత్సరం క్రీడాకారులు లేక వెలవల పోతుందని స్థానిక మాజీ క్రీడాకారులు అన్నారు.

ఘనంగా సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్

నవ తెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని మన్నా చర్చ్ బిషప్ డా సాల్మాన్ రాజు నివాసంలో బుధవారం సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ సలహాదారులు బిషప్ సాల్మన్ రాజు ఆధ్వర్యంలో సూర్యాపేట సమైఖ్య క్రిస్మస్ కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టున్నారు. అనంతరం బిషప్ సాల్మాన్ రాజు పట్టణ నియోజకవర్గ ప్రముఖలకు పూల బొకే, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా రెవ. డా. యం. ప్రభుదాసు మాట్లాడుతూ సమస్థలు, సంఘ, పెలోషిఫ్ ల బేధములు లేకుండా సమిష్టి తో జిల్లా వ్యాప్తంగా క్రీస్తు ప్రేమను చాటలని పేర్కొన్నారు. సహెూదరులు ఐక్యతతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో రెవ. డా మామిడి శాంసంగ్ ,రెవ. డా జాన్ మార్కు,రెవ. బి. జవహర్ పాల్,బిషప్ దుర్గం ప్రభాకర్,బ్రదర్ యం. ప్రభుదాస్,రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ మిట్టగడుపుల హాజర్య, బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు,రెవ. జి. బాలాజీ నాయక్,రెవ జి బాబురావు, రెవ. డా. ధరవత్ లాకు నాయక్, రెవ. డా పంది మార్కు, పాస్టర్ యం రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

నవతెలంగాణ-పెద్దవూర





నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం లో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుని ఒకే గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన జరిగింది. పెద్దవూర ఎస్ఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం ట్రాక్టర్ ట్రాలీ లో నువ్వుల కట్టెలు వేసుకొని ట్రాలీ సైడ్ డోర్ లు 45 డిగ్రీల యాంగిల్ లో తెరిచి వున్న ట్రాలీ ట్రాక్టర్ పెద్దగూడెం వైపు నుంచి కొత్తలూరు వైపు వెళుతుంది. మండల పరిధిలో ని బసిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన తుడుం లింగయ్య, దారం పరమేష్ లు బైక్ పై బుధవారం సాయంత్రం సుమారు 6.30 గంటల కొత్త లూరు నుంచి శిరసన గండ్ల వైపు వస్తుండగా వారిని ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో బైక్ పై ఉన్న ఇద్దరికి తలలకు పగిలి పిచ్చేలు ఊడి కిందపడి పోయి అక్కడి కక్కడే మృతి చెందినట్లు ఎస్ ఐతెలిపారు.యాక్సిడెంట్ చేసిన ట్రాక్టర్ ట్రాలితో పోలీస్ స్టేషన్ కు తరలించామని, మృత దేహాలను నాగార్జునసాగర్ ప్రభుత్వ ప్రభుత్వ హాస్పిటల్ మార్చురి రూమ్ కు పోస్టుమార్టం నిమిత్తం తరలించడం జరిగిందని తెలిపారు. బాధితుల బంధువులు, తల్లి దండ్రులు ఇచ్చిన ఫిర్యాదు తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

మంత్రాల నేపంతో మహిళపై దాడి చేసిన వారిపై కేసు నమోదు

నవ తెలంగాణ- నార్కట్ పల్లి

నార్కట్ పల్లి మండలం అక్కనపల్లి గ్రామంలో మంత్రాల నేపంతో మహిళపై దాడి చేసిన ఘటనపై నార్కట్ పల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. స్థానిక ఎస్సై క్రాంతి కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... అక్కేనపల్లి గ్రామస్తురాలైన ఏనుగుతల ఝాన్సీ ఆరోగ్య సమస్యలను మంత్రాల ప్రభావమని తప్పుడు నమ్మకాలతో ఆమె భర్త ఏనుగుతల దయాకర్, అతని కుటుంబ సభ్యులు కలిసి బెక్కంటి పుల్లమ్మపై దాడిచేసి చంపటానికి ప్రయత్నించారు.అక్కనపల్లి గ్రామంలో ఏనుగుతల దయాకర్ భార్య ఏనుగుతల ఝాన్సీ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా దానికి కారణం అక్కనపల్లి గ్రామస్తురాలైన బెక్కంటి పుల్లమ్మ ఆమె మంత్రాలు చేయడం వల్లనే ఝాన్సీ అనారోగ్యానికి గురైందని ఆమెను చంపితేనే వారి కుటుంబం అనారోగ్యానికి గురికాకుండా ఉంటుందని భావించి ఈనెల 7. న. బెక్కంటి పుల్లమ్మ ఇంటికి వెళ్లి ఆమెతో గొడవ పడ్డారు. ఏనుగుతల దయాకర్ తేదీ 9 . న సాయంత్రం 6:30 గంటలకు బెక్కంటి పుల్లమ్మకూలి పనికి పోయి తన ఇంటికి వచ్చే క్రమంలో అక్కనపల్లి గ్రామ సెంటర్లో ఆమె అక్కడికి రాగానే కత్తితోదాడి చేశారు. అంతలో పుల్లమ్మ భర్త యాదయ్య అక్కడికి రాగా అతనిని చూసి దయాకర్ పారిపోయాడు. ఈ విషయంలో తేదీ 10 .రోజు ఫిర్యాదు పుల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి తేదీ 11 న ఉదయం సదరు నలుగురిని అరెస్టు చేశారు. వారిని కోర్టులో రిమాండ్ చేశారు.



మఠంపల్లి

ఎస్సైగా బాబు

నవతెలంగాణ-మఠంపల్లి

మఠంపల్లి ఎస్సైగా పి.బాబును నియమిస్తూ ఉత్తర్వలు బుధవారం జారిఅయ్యాయి. నల్లగొండ డిటిసిలో పనిచేస్తు ఇక్కడికి బదిలీ చేస్తున్నట్టు నల్గొండ ఎస్పీ ఉత్తర్వులలో పేర్కొన్నారు. ఇక్కడ పనిచేసిన రామాంజనేయులు అవినీతి ఆరోపణలపై ఇటీవల సస్పెండ్ అయ్యాడు.

కేసీఆర్‌ను విమర్శించే స్థాయి ఐలయ్యకు లేదు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



మలి దశ తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉద్యమించిన కేసీఆర్‌ను విమర్శించే హక్కు లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు, కవిత, గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలపై మాట్లాడే ముందు ఆలోచించాలని, 2001 నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పదవులను త్యాగం చేశారని గుర్తు చేశారు.ఏనాడు తెలంగాణ కోసం ఉద్యమంలో పాల్గొనని బీర్ల ఐలయ్య ఉద్యమకారులైన కేసీఆర్, కేటీఆర్, గొంగిడి సునితా మహేందర్‌రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తు ఊరుకోమన్నారు.ఆలేరు నియోజకవర్గంలోని బొందుగులకు గొంగిడి సునిత ఎమ్మెల్యేగా ఉన్న కాలంలోనే కొన్నె చెరువులో నుంచి తప్పాసుపల్లి నీళ్ళు తీసుకువచ్చిందన్నారు. ఇప్పుడేదే తామే నీళ్ళను తీసుకువస్తున్నామని ఆ పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేసుకుంటున్నారన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు లేకుండా ఆలేరుకు నీళ్ళు వచ్చాయా అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ నిర్మాణం చేయడంతోనే మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ల నుంచి ఆలేరుకు గోదావరి జలాలు వస్తున్నాయని పేర్కోన్నారు. బీర్ల ఐలయ్య నోరుఅదుపులో పెట్టుకొని మాట్లాడాలన్నారు.కాంగ్రెస్‌లో ఉన్న నాయకులు సైతం గొంగిడి సునితామహేందర్‌రెడ్డిలపై మరో సారి అనుచిత వ్యాఖ్యలు చేస్తే గ్రామాల్లోనే బుద్ధి చెబుతామన్నారు. ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ బాబా, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రం, ఆరె శ్రీధర్‌గౌడ్, కార్యదర్శులు పేరబోయిన సత్యనారాయణ, కొన్యాల నర్సింహరెడ్డి, దండబోయిన వీరేశం, గ్యాదపాక క్రాంతి, ఎస్‌కే దావూద్, యూత్ వైస్ ప్రెసిడెంట్ శారాజీ రాజేష్, నాయకులు నజీర్, చిరంజీవి పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి'

నవతెలంగాణ-రాజపేట



ఆలేరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి రాజాపేట కాంగ్రెస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను బీఆర్ఎస్ నాయకులు ఖండించారు.బుధవారం వారు విలేకర్లతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు తపాస్‌పల్లి ద్వారా రాజపేట మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ఇప్పటివరకు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు.తపాస్‌పల్లి నుండి ఒక బొందుగులకు తప్ప రాజపేటలో ఏ గ్రామానికి నీళు వచ్చే అవకాశం లేదని గంధమల్లకు పైభాగంలో ఉన్న గ్రామాలకు నీళ్లు రావడం కష్టమవుతుందని సర్వే చేపిస్తే సల్వాపూర్ దగ్గర 24 మీటర్ల ఎత్తు నీళ్లు ఎత్తిపోయాలని, అది కష్టమైన పని అని, గతంలో మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ముగ్గురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో సర్వే చేపించారని వివరించారు. ప్యాకేజ్ 15 మెయిన్ కెనాల్ కు ఒక ఓటి పెట్టించి తద్వారా 19 కిలోమీటర్ల మేర డిస్ట్రిబ్యూటర్ కెనాల్ తవ్వించి కొండేరు చెరువు నుండి కుర్రారం చెరువు వరకు నీటిపారుదల చేయించి 12 కోట్ల 45 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. మరోసారి గొంగిడిసునీతను విమర్శిస్తూ చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సట్టు తిరుమలేష్, మాజీ ఎంపీపీ గోపగాని యాదగిరిగౌడ్, మండలయువజన అధ్యక్షులు పల్లె సంతోష్‌గౌడ్,మండల బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొమ్ము పాండు, మండల ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జశ్వంత్ ,భోగ హరినాథ్, మాజీ సర్పంచులు బూరుగునర్సిరెడ్డి, రామిరెడ్డి జూకంటి బాలస్వామి,గుర్రం సిద్ధిరాములు, కలకుంట్ల కొమరయ్యయువజన నాయకులు వరిమడ్ల బాలకృష్ణ ,పిట్టల వెంకటేశం,తండా వెంకటేశం,రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పై విమర్శలు మానుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు అర్థం లేని విమర్శలు మానుకోవాలని కాంగ్రెస్ పట్టణ ,మండల అధ్యక్షులు ఎంఏ ఎజాస్, కొండరాజు వెంకటేశ్వరరాజు అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో బుధవారం కాంగ్రెస్ కార్యాలయంలో వారు మాజీ ఎంపీపీ గంధమల్ల అశోక్, బహదూర్‌పేట మాజీ సర్పంచ్ కుల్లనరసింహులుతో కలిసి మాట్లాడారు.ఎమ్మెల్యే బీర్లఐలయ్యపై విమర్శలు మానుకోవాలని, నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ కృత నిశ్చయంతో పని చేస్తున్నారని తెలిపారు. మాజీ సర్పంచ్ కూళ్ల నరసింహులు బహదూర్ పేటలో సర్వేనెంబర్ 88 లో సేల్ డీడ్ కొండం పవన్ కుమార్‌రెడ్డి దగ్గర కొన్నారని, 2018లో దానిని జంపాల దశరథ గోశాల పేరుతో రెండు ఆవులను అందులో కట్టేసి ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నాడన్నారు.కూల నరసింహులు యొక్క కుటుంబం పైన అక్రమ కేసులు పెట్టిస్తున్నారని, తనే ధర్నాలు చేస్తూ కులాల మధ్య గ్రామస్తుల మధ్యచిచ్చులు పెడుతూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే ఐలయ్యను, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, భర్త మహేందర్‌రెడ్డిని కూడా తప్పుదోవ పట్టిస్తున్నాడని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష

నవతెలంగాణ-కోదాడటౌన్

తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి గణిత ప్రతిభ పోటీ పరీక్షలను కోదాడ పట్టణంలోని బాలుర హై స్కూల్ నందు గణిత ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు మండల ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 12 మండలాల్లోని 60 మంది విద్యార్థులు ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు.పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు గణిత ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,మండల విద్యాధికారులు మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించారు. జిల్లాస్థాయి పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థులు డిసెంబర్ 22న హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, మండల విద్యాధికారులు సలీం షరీఫ్, శ్రీనివాసరావు, గురవయ్య వెంకటేశ్వర్లు, ఉపేందర్, ప్రసాద్, ధనమూర్తిఅన్ని మండలాల బాధ్యులు పాల్గొన్నారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులు ఇంగ్లీష్ మీడియం విభాగంలో సురేష్, మౌనిక,తెలుగు మీడియం పల్లవి, సమీరా, రెసిడెన్షియల్ విభాగం వరుణ్ తేజ, రోహిణిలు ఆరుగురు రాష్ట్ర స్థాయిలో పాల్గొననున్నారు.

సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి

- ఎస్సీ వర్గీకరణ కమిషన్ చైర్మెన్ షమీమ్ అక్తర్‌కు వినతి

నవతెలంగాణ-కోదాడటౌన్

ఎస్సీ వర్గీకరణ పట్ల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని మాదిగ ఉద్యోగుల సమైక్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ అన్నారు. మంగళవారం నల్గొండ కలెక్టరేట్ కార్యాలయానికి వచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ చైర్మెన్ షమీం అక్తర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జనాభా దామాషా ప్రకారం అధికశాతం ఉన్న మాదిగలు విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్రంగా నష్టపోతున్నారని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ వెంటనే చేపట్టాలని నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయాలని తెలిపారు. ఎస్సీ లో ఉన్న 59 ఉప కులాలకు న్యాయం చేయాలని వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ అధ్యక్షుడు నందిగామ ఆనంద్,ప్రధాన కార్యదర్శి మాదాసుబాబు, నందిపాటి రవి పాల్గొన్నారు.

గ్యాస్ సిలిండర్ పేలి మూడిండ్లు దగ్ధం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

గ్యాస్ సిలిండర్ పేలి మూడు ఇండ్లు దగ్ధమైన ఘటన మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామ ఆవాసం జంగాల కాలనీలో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగాల కాలనీకి చెందిన మహిళ రోజులాగే యథావిధిగా వంట చేసేందుకు గ్యాస్ స్టవ్ వెలిగించగా ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలి మంటలు చెలరేగాయి. వెంటనే మహిళ తన కుటుంబ సభ్యులు బయటికి పరుగులు తీశారు. గ్యాస్ సిలిండర్ పేలడంతో మూడు గుడిసెలు కాలిపోయాయి. దానితో పాటు ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో అగ్నిమాపక సిబ్బంది సమాచారం అందించగా మంటలను అదుపు చేశారు. గాయాలైన వారిలో పర్వతం సైదమ్మ, మంగమ్మ, వెంకన్న పర్వతం భిక్షం, శ్రీను, కడమంచి నాగయ్య పర్వతం సతీష్, ఎలమంచమ్మలు ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆశాలపై చేయి చేసుకున్న పోలీసులను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఆశావర్కర్ల మీద చేయి చేసుకున్న పోలీసులను వెంటనే సస్పెండ్ చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ నీల రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నేరేడుచర్లోని ఆశా వర్కర్లతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18 వేలు జీవితం ఇవ్వాలని, లెప్రసీ, పల్స్ పోలియో పెండింగ్ బిల్లు ఇవ్వాలని, డివిఎం ఆఫీస్ ముందు ధర్నా చేసి ఆఫీసులో మెమోరాండం ఇచ్చి వస్తామని చెప్పిన పోలీసులు లోపలికి వెళ్లకుండా అడ్డుకొని మహిళలపై లాఠీచార్జి చేసి ఈడ్చుకు వెళ్లడం వలన మహిళలకు దెబ్బలు తగిలి గాయాలయ్యాయని, నిరంతరం ప్రజల ఆరోగ్యం కొరకు పని చేసే ఆశలకు తమ సమస్యలు చెప్పుకునే హక్కు లేదా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆశాలను చర్చల ద్వారా న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా సంగం అధ్యక్షురాలు తులసి, రజిత, పావని పాల్గొన్నారు.